RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com


ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 175 గురువారం, అక్టోబర్ 30 2025, పేజీలు - 8 వెల : 3/-




# మొంథా తుపాన్

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 29:** మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తుపాన్ ఎఫెక్ట్‌పై సంబంధిత అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధిక ప్రభావం ఉందని చెప్పారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. వరదలో చిక్కుకుపోయిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, రిజర్వాయర్ల వద్ద నీటి స్థాయిపై పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. నీటితో నిండిన రోడ్లు, కాజ్‌వేలపై రాకపోకల నిషేధం విధించాలని చెప్పారు. వర్షం కారణంగా పేరుకుపోయిన పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలుగకుండా, విషజ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు త్వరితగతిన తీసుకోవాలన్నారు. వైద్యశాఖ మందులు సిద్ధంగా ఉంచి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని.. ఎక్కడా ఇబ్బందలు కలుగకుండా చూడాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు.

# 17 ఏళ్ల కల సాకారం

## ఆ కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు

**హైదరాబాద్, అక్టోబర్ 29:** సుమారు 17 సంవత్సరాల క్రితం.. నాడు హో ం మంత్రిగా ఉన్న జానారెడ్డి ఇచ్చిన హామీని. ఇప్పుడు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారు. సుమారు 17 సంవత్సరాల క్రితం అనగా 2008లో బలిమెల ఘటనలో అమరలైన గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని నాటి హోంమంత్రి జానా రెడ్డి హామీ ఇచ్చారు. తాజాగా సదరు పోలీసు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఆ వివరాలు. బలిమెల ఘటనలో ప్రాణాలు వదిలిన గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లకు చెందిన కుటుంబాల 17 సంవత్సరాల ఎదురుచూపులకు ఇన్నాళ్లకు తెర పడింది. 17 ఏళ్ల క్రితం అనగా. 2008లో ఏపీలోని బలిమెల రిజర్వాయర్ వద్ద మావోయిస్టులు.. గ్రేహౌండ్స్ బలగాలపై దాడి చేశారు. ఈ ఘటనలో 33 మంది కానిస్టేబుళ్లు అమరులయ్యారు. ఈక్రమంలో తాజాగా రేవంత్ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యులకు 200 గజాల ఇళ్ల స్థలాల తాలూకు పట్టాలు అందించింది. ఈ నెల 21న అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఆ కుటుం



బాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. వాస్తవానికి గ్రేహౌండ్స్ పోలీసులు మరణించిన సమయంలో హోంమంత్రిగా ఉన్న జానారెడ్డి ఆ ఘటనలో మృతి చెందిన పోలీసుల కుటుంబసభ్యులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని అప్పట్లోనే ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీ ఫైళ్లకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇటీవల డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన బి శివధర్ రెడ్డి బలిమెల ఘటనలో మరణించిన పోలీసుల కుటుంబాలకు ఇస్తామని పెండింగ్‌లో పెట్టిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

# ఓట్ల కోసం ఆయన డ్యాన్స్ కూడా చేస్తారు

## రాహుల్ వ్యాఖ్యలపై మండిపడిన బీజేపీ

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై పలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. 'ఓట్ల కోసం ఆయన ఏదైనా చేస్తారు' అంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. స్థానిక గుండాలా రాహుల్ మాట్లా డుతున్నారంటూ మండిపడింది. 'మహాగట్‌బంధన్' తరఫున ముజఫ ర్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, అధికార బీజేపీ ఎన్నికల చోరీకి పాల్పడుతోందని విమర్శించారు. ఓటరు కార్డుల అవకతవకలు, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కయిందని ఆరోపించారు. 'ఆయనకు (మోదీ) మీ ఓట్లు మాత్రమే కావాలి. మీ ఓట్లకు బదులుగా ఆయనను డాన్స్ చేయమని చెబితే, ఆయన వెంటనే డాన్స్ చేస్తారు. వాళ్లు మహారాష్ట్రలో ఎన్నికల చోరీకి పాల్పడ్డారు. హర్యానాలోనూ ఇదే పని చేశారు. ఇప్పుడు బీహార్‌లో ఎన్నికల చోరీకి ప్రయత్నిస్తున్నారు' అని రాహుల్ అన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో నిండిన యమునా నది ఒడ్డున ప్రత్యేకంగా ఒక చెరువు నిర్మించినట్టు వస్తున్న వార్తలపైనా రాహుల్ స్పందించారు. 'అక్కడ యమున లేదు. చెరువు మాత్రమే ఉంది. ఫిల్టర్ వాటర్ నింపారు. ప్రధానమంత్రి తన స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేయడానికి వెళ్లారు. సామాన్య ప్రజానీకం మాత్రం యమునా నది మురికి జలాల్లో ఛాత్ ప్రార్థనలు చేస్తున్నారు. ఆయనకు యుమునా నదితో సంబంధం లేదు. ఛత్ పూజతో సంబంధం లేదు. ఆయనకు మీ ఓటు మాత్రమే కావాలి'




అని రాహుల్ వ్యంగ్యోక్తులు గుప్పించారు. ఓటర్లను అవమానిస్తారా.. బీజేపీ ఫైర్ప్రధానికి ఓట్లే ముఖ్యమని, ప్రజలు కోరితే డాన్స్ చేయడానికి కూడా ఆయన వెనుకాడరని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. స్థానిక గూండాలా రాహుల్ మాట్లాడుతున్నారని, ఇది ప్రధానికి ఓటేసిన ప్రతి ఒక్కరినీ అవమానించడమేనని పేర్కొంది. దేశంలోని ఓటర్లు, ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని తెలిపింది. రాహుల్ గాంధీ బహిరంగంగానే చొరబాటుదారులకు బాసటగా నిలుస్తున్నారని ప్రతి విమర్శలు చేసింది

# నవంబర్ 1 నుంచి

## కొత్త రూల్స్



ప్రభుత్వం తీసుకొచ్చిన బ్యాంకింగ్ సవరణ చట్టం కారణంగా నవంబర్ నెలలో కొన్ని మార్పులు జరుగనున్నాయి. బ్యాంక్ ఖాతా నామినీలకు సంబంధించి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. అకౌంట్ హోల్డర్ కి ఒక నామినీ మాత్రమే ఉండటం వల్ల ఆ నామినీ అందుబాటులో లేకపోవడం, నగదు క్లెయిమ్ చేసుకోకపోవడంతో ఆ డబ్బు అలాగే ఉండిపోతుంది. ఇలా మన దేశంలోని మన బ్యాంకుల్లో దాదాపు రూ.67,000 కోట్లకు పైగా డబ్బు అలాగే ఉండిపోయింది. దీంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఖాతాదారుడికి ఒక్కరు నామినీ కాకుండా..

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్

## హైదరాబాద్‌లో భారీ వర్షం

**హైదరాబాద్:** నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమర్జెన్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# మొంథా తుపాన్ బాధితులకు

## ఉచిత రేషన్

**అమరావతి :** మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు నిత్యవసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికీ, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వెల్లడించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఆ నిత్యవసర వస్తువులను సమకూర్చింది. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం ( మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటర్ పామాయిల్, కిలో ఉల్లిగడ్డలు, కిలో బంగాళాదుంపలు, కిలో చక్కెర అందించనున్నారు. ఈ నిత్యవసర వస్తువులను ఇప్పటికే అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు చేర్చింది. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతోపాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ సహాయక చర్యలు, నిత్యవసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ నిరంతర పర్యవేక్షణమరోవైపు మొంథా తుపాన్ ప్రభావంపై తన కార్యాలయ అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో పవన్ కల్యాణ్ సమాచారం తెలుసుకుంటున్నారు. అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల నుంచి పేషీ అధికారులు క్షేత్ర స్థాయి సమాచారం తీసుకొన్నారు. అర్ధరాత్రి తుపాను తీరం దాటిన క్రమంలో తీవ్రమైన ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదా




**హైదరాబాద్, అక్టోబర్ 29:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. కులసంఘాలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తాజాగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఏమైనా జరగొచ్చని.. మూడేళ్ళ వరకు ఎదురుచూడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. కాంగ్రెస్ పైసలు ఇస్తే తీసుకోవాలని.. కానీ ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని కోరారు. కత్తి వాళ్లకు ఇచ్చి.. యుద్ధం తమను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కత్తి తమకు ఇవ్వాలని... కాంగ్రెస్‌తో యుద్ధం చేసే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. ఎస్సీలు, ఎస్టీలు, ముస్లింలు, మహిళలు, ఉండదా..? మాగంటి సునీతపై కామెంట్ చేయడానికి మంత్రులకు సిగ్గు ఉండాలంటూ ఫైర్ అయ్యారు. వాళ్ల కుటుంబంలో ఎవరైనా చనిపోతే కాంగ్రెస్ నేతలకు బాధ కలగదా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్నాయంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఎలాగూ ఓటేయరని తెలిసి.. దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే.. వారి ఓటు కూడా ఎవరో ఒకరు వేసేస్తారని తెలిపారు. అది జరగకుండా.. ప్రజలు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని వినతి చేశారు. మున్నూరు కాపులను కేసీఆర్ ఎలా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పుకొచ్చారు. రైతులకు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని మంచి పనులు కేసీఆర్ చేశారని వెల్లడించారు.

# మొంథా తుఫాను ప్రమాదం

## తప్పింది

**కోనసీమ, అక్టోబరు 29:** మొంథా తుఫాను పెను విపత్తు అని, దీని వల్ల ఏపీకి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గతంలో తుఫాన్‌ల సమయంలో పనిచేసిన అనుభవం తనకుందని గుర్తుచేశారు. మొంథా తుఫాన్‌పై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. తుఫానుపై ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. (బుధవారం) కోనసీమ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఓడలరేవులో తుఫాన్ బాధితులను సీఎం పరామర్శించారు. తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు, రూ. 3వేలు పరిహారం అందజేశారు. మత్స్యకారుల కుటుంబాలకు 50కిలోల బియ్యం అందించారు. అలాగే, అల్లవరం మండలంలోని బెండమూరులంక రేవులో పడిపోయిన కొబ్బరి చెట్లను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. కోనసీమ జిల్లాతో పాటు పలు జిల్లాల్లో వరి, ఆక్వా, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఆస్తి నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని స్పష్టం చేశారు. కౌలు రైతులకు పరిహారం అందిస్తామని భరోసా కల్పించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి రూ. 3వేలు, రేషన్ సరుకులు ఇస్తున్నామని ప్రకటించారు. మత్స్యకారుల కుటుంబాలకు 50కిలోల బియ్యం అందజేస్తామని చెప్పుకొచ్చారు. సాధారణ కుటుంబాలకు 25కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.



# సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి 18. 70 కోట్ల నిధులు



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి మున్సిపాలిటీకి ప్రభుత్వం 18.70 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో బుధవారం జరిగిన సమావేశంలో వారు ఈ వివరాలు వెల్లడించారు. విలీన గ్రామాల్లో సిసి రోడ్లకు 2 కోట్లు, మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లకు 8.26 కోట్లు, పార్కుల అభివృద్ధికి 1.35 లక్షలు, వరద నీటి మళ్లింపునకు 5.09 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**- వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభించిన: నాయకులు**





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వియోగం చేసుకోవాలని పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో వెంకటాయపల్లి, బ్రాహ్మణపల్లి,రావెల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం నాడు స్థానిక నాయకులు చిట్కాల మహిపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి జావేద్ భాషా ధర్మేంద్ర తహసిల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

# బాబోయ్ చిరుత పులి

**- ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం తో**

**- గుండ్రెడ్డిపల్లి శివారులో మరోసారి చిరుత సంచారం**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండలం లో రెండోసారి చిరుత పులి సంచారం కలహాలం రేపుతుంది. వివరాల ప్రకారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ శివారులో బుధవారం ఉదయం చిరుత పులి కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. గత నెలాఖరున చిరుతపులి కనిపించడంతో గ్రామస్థులకు భయాందోళనకు గురయ్యారు. మళ్లీ రెండు రోజులుగా చిరుత పులి అటవీ ప్రాంతంలోని గుండుపై కనిపిస్తున్నట్లు గ్రామస్థులు చెప్పారు. అటవీ శాఖ అధికారులు చిరుత పులి ని పట్టుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తుండడం వల్లే చిరుత పులి మరో సారి గ్రామ శివారులో చిరుత సంచారిస్తుండ%శీ%తో రైతులు, గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు ఇప్పయికైనా అధికారులు స్పందించి చిరుత పులి ని పట్టుకునేందుకు బోన్ లు ఏర్పాటు చేసి చిరుతను పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మల్లాపూర్ డివిజన్ లోని కమలానగర్ కాలనీలో తీవ్రమైన డ్రైనేజీ మరియు రోడ్ల సమస్య



**మల్లాపూర్** డివిజన్ లోని కమలానగర్ కాలనీలో తీవ్రమైన డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యకై కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులని ఆశ్రయించడంతో సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్ కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మైనార్టీ అధ్యక్షుడు పసిదిన్ ఖయ్యూం జాఫర్ హైదర్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

**- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి**

**- సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక**

**- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# పరభాష కంటే మాతృభాషే ముద్దు

**- గీతం జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో వేగా కన్వేయర్స్ ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల**









**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
స్థానిక భాషలలో ఆవిష్కరణ, శాస్త్రీయ ప్రసంగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మాతృభాషలో వ్యక్తీకరించే ఆలోచనలు తరచుగా లోతైన అర్థాన్ని, సృజనాత్మకతను కలిగి ఉంటాయని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో నిర్వహిస్తున్న మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం'ను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)లోని భారతీయ భాషాభివృద్ధి, పోషణకు మద్దతు (వీఏఏఎన్ఐ లేదా వానీ) పథకం సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) దార్శనికతకు అనుగుణంగా, కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ప్రధాన సాంకేతికతలపై తెలుగులో చర్చలు జరుగుతున్నాయి. సభను ఉద్దేశించి శ్రీనివాస్ గరిమెళ్ల ప్రసంగిస్తూ, మనం ఆంగ్లంలో మాత్రమే కలలు కనకూడదు లేదా ఆవిష్కరణలు చేయకూడదు అని హితబోధ చేశారు. ఆంగ్లంపై ఆధారపడకుండా అభివృద్ధి చెందిన పలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు, భారతీయ శాస్త్రవేత్తలను పేర్లను ఆయన ఉటంకించారు. ఆవిష్కరణలను పెంపొందించడానికి తెలుగులో ఆలోచించి వ్యక్తపరచాలని విద్యార్థులు, పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భారతదేశం యొక్క పురోగతిని గరిమెళ్ల ప్రధానం ప్రస్తావిస్తూ, దేశం యొక్క పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 2030 నాటికి ప్రస్తుత 180 %-% 200ల నుంచి 500 గిగావాట్లకు చేరుకుంటుందని, వాహనాలన్నీ 2040 నాటికి స్థిరమైన శక్తితో పనిచేస్తాయని అంచనా వేశారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మక సదస్సు నిర్వహించడానికి గీతంను ఎంపిక చేసినందుకు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యామ్నాయ ఇంధనంలో భారతదేశం సాధించిన పురోగతిని, గుజరాత్ లో రాబోయే ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు, పవన, విద్యుత్ వాహన సాంకేతికతలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన విశదీకరించారు. దక్షిణ కొరియా సహకారంతో గీతం నిర్వహిస్తున్న పవన శక్తిపై పరిశోధనలు, సాధించిన పురోగతిని ప్రొఫెసర్ శాస్త్రి వివరించారు. తొలుత, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ మూడు రోజుల సదస్సు లక్ష్యాలను వివరించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ హేమరాజు పొల్లాయి స్వాగతోపన్యాసం చేయగా, సహ-సమన్వ యకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం వందన సమర్పణ చేశారు. మూ డు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ వక్తలు పలువురు కీలకోపన్యాసాలు చేస్తుండగా, పలువురు ఔత్సాహిక పరిశోధనా స్కాలర్లు పరిశోధనా పత్రాలను సమర్పిస్తున్నారు.

# సింగూరు ప్రాజెక్టు ద్వారా దిగువకు నీటి విడుదల

**(వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి)**
ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు ఆయన సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టిఎంసిలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 16.804 టీఎంసీల నీరు నిల్వ ఉంది ప్రస్తుతం రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు ఎగువ భాగంలో నుండి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమయ్యారు దీంతో బుధవారం మధ్యాహ్నం ప్రాజెక్టు 14 నెంబర్ గల గేటును సుమారు రెండు మీటర్ల పైకి ఎత్తి 12584 క్యూసెక్కులన్నిటిని దిగువకు వదిలారు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుండి అధిక నీరు ప్రాజెక్టులోకి రావడంతో అట్టి నీటిని దిగువకు వదలడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారులు అన్నారు కావున దిగువనున్న మాంజీర పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు అంతేకాకుండా మంజీరా నది వైపు ముఖ్యంగామత్స్యకారులు .గొర్ర కాపరులు. పశుకాపరులు .మాంజీర తీరం వైపు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు ఈ క్షణంలోనైనా ప్రాజెక్టులో నీటి నిలువ పెరిగే అవకాశాలు ఉన్నాయని కావున ఇవ్వనున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు దీంతో ప్రాజెక్టు అధికారులు ప్రతి గంట గంటకు నీటి ప్రవాహాన్ని గుర్తిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ**





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, ( వాస్తవ తెలంగాణ)** మొంథా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజులు మన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,వారి భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత నిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని.. మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ విజ్ఞప్తి చేశారు. ప్రజలు తప్పనిసరిగా కొన్ని అత్యవసర జాగ్రత్తలు పాటించాలి లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా,వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలి వాగులు,వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దుపాత మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు,గోడలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతంలో ఉండండి.ఎలక్ట్రిక్ స్తంభాలు,తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. తగినంత త్రాగునీరు,మందులు,టార్చ్ లైట్లు,కొవ్వొత్తులు,పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని,అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయ కులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ విజ్ఞప్తి చేశారు.

# తల్లి తండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంఈఓ మల్లేశం చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. మనోహరబాద్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవలే మరణించింది.తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు బుధవారం నాడు యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్,భోజనం ప్లేట్స్,చైర్స్, అట వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్కుల కుటుంబం, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లేశం, వెంకట్ రెడ్డి,జావేద్ పాషా,మన్నే ధర్మేందర్, గడ్డి వెంకటేష్, కార్యకర్తలు గ్రామస్తులు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# వర్షం కాదు అడ్డంకి ప్రజాసేవే మా పరమావధి







**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధిన్యూస్ ప్రతినిధి మల్లికార్జున్: మల్లికార్జున్** ప్రచారానికి, ప్రజలతో మమేకం కావటానికి వర్షం అడ్డంకి కాదని ఆత్మస్థైర్యం ముఖ్యమని నిరూపించారు మాగంటి సునీతమ్మ . బుధవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని వడ్డెర బస్తి, సుభాష్ నగర్ లలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి , బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా తో కలసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ వర్షాన్ని లెక్క చేయకుండా గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. కాలనీవాసులు ఆత్మీయంగా పలకరించి గోపన్న సేవలను మర్చిపోమని, జూబ్లీహిల్స్ గడ్డపై బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగిరి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి నారాయణ జయంతి



**చౌటకూర్// వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 29** మండల కేంద్రమైన చౌటకూర్ లో ధన్వంతరి నారాయణ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం హాజరయ్యారు. అంతకుముందు సమావేశమైన నాయి బ్రహ్మణులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రతినిధులను కలిసి ప్రభుత్వానికి విన్నవించాలని తీర్మానించారు. అనంతరం నాయి బ్రహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు బోనోల్ల గంగారం జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజరాం, పుల్కల్ మండల అధ్యక్షుడు హరీశ్, నాయకులు ప్రశాంత్, మల్లేశం, మహేశ్, రాజు, చెన్నయ్య, కాశీపతి. ఈశ్వర్, దుర్గయ్య పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందుతున్న గొప్ప నాయకుడు మహిపాల్ రెడ్డి : మైనంపల్లి హనుమంతరావు

**- లక్ష్మి రాంరెడ్డి ల పేరిట ట్రస్ట్ ఏర్పాటు : మహిపాల్ రెడ్డి**







**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంఈఓ మల్లేశం చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. మనోహరబాద్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవలే మరణించింది.తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు బుధవారం నాడు యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్,భోజనం ప్లేట్స్,గ్లాసులు,చైర్స్, అట వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్కుల కుటుంబం, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లేశం, వెంకట్ రెడ్డి,జావేద్ పాషా,మన్నే ధర్మేందర్, గడ్డి వెంకటేష్, కార్యకర్తలు గ్రామస్తులు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మహిళలు అరెస్ట్



**కూకట్ పల్లీ అక్టోబర్ 29 ( వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ల పై ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మహిళలను కూకట్ పల్లీ ఏసిపి రవి కిరణ్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది నాలుగు టీముల గా ఏర్పడి మంగళవారం రాత్రి 10 గంటల నుండి 12:00 గంటల మధ్యలో కె పి హెచ్ బి మెట్రో స్టేషన్ , పుల్లారెడ్డి స్వీట్స్ షాప్ కూకట్ పల్లీ మెట్రో ప్రాంతంలో ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న 11 మంది మహిళలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారి పై కేసు నమోదు చేశారని కూకట్ పల్లీ ఎస్ హెచ్ ఓ కే వీ సుబ్బారావు తెలిపారు . అరెస్టు చేసిన వారిని సత్ప్రవర్తన నిమిత్తం కూకట్ పల్లీ ఎమ్మార్వో ఎదుట 11 మంది మహిళలను రిపీటెడ్, బైండ్ ఓవర్ పీరియడ్ యాక్టీవ్లో ఉన్న 6 గురుని ఏడు రోజుల నిమిత్తం కంది జైలుకు తరలించనటు తెలిపారు. ఇలాంటి అసభ్య చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూకట్ పల్లీ ఎస్ హెచ్ ఓ కె వి సుబ్బారావు హెచ్చరించారు.

# భాగ్యనగర్ కాలనీని సందర్శించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కప్రా మండలం కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమని భాగ్యనగర్ కాలనీ లో సందర్శించారు. మన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమని, కాలనీ వాళ్ళ కోరిక మేరకు వారి సమస్యలను పరీక్షరించి కాలనీ లో, డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్,రోడ్స్, స్ట్రీట్ లైట్స్ మరియు ఫోగ్గింగ్ గురించి చర్చించరు.కాలనీ నివాసలతో మాట్లాడుతూ ఇట్టి సమస్యలపై పరిష్కారం చూపుతనానికార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి హామీ ఇవ్వడము జరిగినది. అలాగే నూతన కమిటీగా ఏర్పడిన కాలనీ అద్యక్షులు రాజేందర్ కుమార్, సెక్రటరీ బేనాడిక్ట్, మరియు కోశాధికారి. సాయిబాబా శాలువాతో సన్మానించడం జరిగింది.

# చిట్కాల లక్ష్మి రాంరెడ్డి ల జ్ఞాపకార్థం

**- ట్రస్ట్ ఏర్పాటు :చిట్కాల మహిపాల్ రెడ్డి దంపతులతో**






**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంఈఓ మల్లేశం చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. మనోహరబాద్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి ఇటీవలే మరణించింది.తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు బుధవారం నాడు యూనిఫాం,స్కూల్ బ్యాగ్స్,భోజనం ప్లేట్స్,గ్లాసులు,చైర్స్, అట వస్తువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్కుల కుటుంబం, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లేశం, వెంకట్ రెడ్డి,జావేద్ పాషా,మన్నే ధర్మేందర్, గడ్డి వెంకటేష్, కార్యకర్తలు గ్రామస్తులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# మంతూరు పాఠశాలలో మౌలిక సౌకర్యాలు

**- మాజీ సర్పంచ్ సత్తార్ పటేల్**



**పుల్కల్ వాస్తవ తెలంగాణ న్యూస్ 29**పుల్కల్ మండలంలోని మంతూరు గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించామని ఆ గ్రామ మాజీ సర్పంచ్ సత్తార్ పటేల్ తెలిపారు. పాఠశాల మరమతుకు ప్రభుత్వం మం జూరు చేసిన నిధులను కాజేశారంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తమన్నారు. పాఠశాల మరమతుల కోసం అమ్మ పాఠశాల పథకం కింద రూ.8 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఆ మేరకు పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థమై తాగునీటికి కుళాయిలు, మరుగుదొడ్లు, టాయిలెట్స్, పాఠశాల గదులకు రంగులు, విద్యుత్ సౌకర్యంతో పాటు విద్యార్థుల కోసం మంచినీటి అవసరాలకు150 మీటర్ల పైప్ లైన్ ను ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు సంబంధించి రూ.4 లక్షల బిల్లు మంజూరు చేశారని, మరో రూ.4 లక్షలు బిల్లు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. అలాగే, రాయిపాహాడ్ నుండి మంతూరు వరకు రోడ్డు ఏర్పాటు నిధులు మంజూరు లేనప్పటికి ఆ నిధులను కాజేశారంటూ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు నయా పైసా నిధులు మంజూరు చేయలేదని, మంజూరు లేని నిధులను స్వాహా చేశారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మాజీ సర్పంచ్ సత్తార్ పటేల్ ఖండించారు.

## భద్రాచలం సమీపంలో మొంథా ఆరు గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం



**భద్రాచలం :**మొంథా తుపాన్ క్రమంగా బలహీనపడుతోంది. ఇప్పటికే తీవ్ర వాయుగుండంగా బలహీనపడ్డ మొంథా.. ఉత్తర వాయువ్య దిశగా కదులుతోంది. భద్రాచలం పట్టణానికి సమీపంలో ఉన్న ఈ తీవ్ర వాయుగుండం రాబోయే ఆరు గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.మొంథా తుపాన్ తీవ్ర వాయుగుండంగా మారి ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన ఆరు గంటల్లో 15కి.మీ. వేగంతో ఉత్తర వాయువ్య దిశగా కదిలిందని పేర్కొంది. ఇవాళ ఉదయం 8.30 గంటల సమయానికి తెలంగాణ ప్రాంతంలో 17.3 ఉత్తర అక్షాంక్షం, 81.2 తూర్పు రేఖాంశంలో భద్రాచలానికి 50 కి.మీ. దూరంలో, ఖమ్మం పట్టణానికి తూర్పున 110 కి.మీ. దూరంలో ఇది కేంద్రీకృతమైందని చెప్పింది. నైరుతి దిశలో ఒడిశాలోని మల్కాన్‌గిరికి 130 కి.మీ. దూరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌కు 220 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. ఇది ఏపీ, దానికి ఆనుకుని ఉన్న తెలంగాణ, దక్షిణ చత్తీస్‌గఢ్ మీదుగా ఉత్తర వాయువ్య దిశగా కదులుతోందని చెప్పిందది. రాబోయే ఆరు గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కోస్తా జిల్లాలో గంటకు 60 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. రాష్ట్రంలోని అన్ని పోర్టులకు మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## భారీ వర్షానికి శ్రీశైలం ఘాట్ రోడ్డులో విరిగిపడిన కొండచరియలు



**శ్రీశైలం :**మొంథా తుఫానుప్రభావంతో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు ) కురుస్తున్నాయి. కుండపోత వర్షాలకు నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. తాజాగా భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్‌రోడ్డులో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి.తుఫాను ప్రభావంతో శ్రీశైలం లో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఈ వర్షానికి డ్యామ్ ఘాట్ రోడ్డుపై భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. అప్రమత్తమైన పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగిస్తున్నారు. మరోవైపు లింగాలగట్టు చెక్ పోస్ట్ వద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది.

## మొంథా తుపాన్ ఎఫెక్ట్ 127 రైళ్లు రద్దు




**అమరావతి, అక్టోబరు 29:** మొంథా తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో భారీగా రైళ్లు రద్దయ్యాయి. 127 రైళ్లను రద్దు చేసినట్లు గా దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు పేర్కొంది. ఫలక్‌నుమా, ఈస్ట్ కోస్ట్, గోదావరి, విశాఖ, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసినట్లు వెల్లడించింది.భారీ వర్షాల కారణంగా పలు రైల్వే స్టేషన్లలో రైళ్లు నిలిచిపోయాయి. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్‌ప్రెస్, డోర్నకల్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ఏపీలోకి కృష్ణా జిల్లా కొండపల్లిలో సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. ఇక మరో 12 గూడ్స్ రైళ్లు ఏపీలో పలు రైల్వే స్టేషన్లలో ఆగిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని రైల్వే శాఖ సూచించింది. రద్దయిన రైళ్ల వివరాలను ప్రయాణికుల మొబైల్‌కు పంపించినట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు. రద్దయిన రైళ్లలో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తి స్థాయి రిఫండ్ చేయనున్నట్లు వెల్లడించారు. తమ ప్రయాణానికి ముందే తమ ప్రయాణించాల్సిన రైలు స్టేటస్‌ను తెలుసుకోవాలన్నారు.

## మొంథా తుపాన్ బాధితులకు ఆర్థిక సాయం




**అమరావతి, అక్టోబరు 29 :** మొంథా తుపాన్ బాధితులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడింది. వారికి ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. పునరావాస కేంద్రాలకు వచ్చిన బాధితులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.కుటుంబంలో ముగ్గురి కంటే ఎక్కువ ఉన్నప్పటికీ.. ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3వేలు నగదు అందజేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వెళ్లేముందు ఈ డబ్బును అందజేయనున్నారు. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సీఎస్ సాయిప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, కోనసీమ జిల్లాల్లోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలిస్తున్నారు.మొంథా తుపాన్ ప్రభావంపై తన కార్యాలయ అధికారుల ద్వారా క్షేత్ర స్థాయిలో పవన్ కల్యాణ్ సమాచారం తెలుసుకుంటున్నారు. అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల నుంచి పేషీ అధికారులు క్షేత్ర స్థాయి సమాచారం తీసుకొన్నారు. అర్ధరాత్రి తుపాను తీరం దాటిన క్రమంలో తీవ్రమైన ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు.పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటంతో విద్యుత్ తీగలు పడటం, అదే విధంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన క్రమంలో వాటి పునరుద్ధరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## బాధితులకు నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలి



**అమరావతి, అక్టోబరు 29 :** మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో (బుధవారం) రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు మంత్రి నారా లోకేష్.వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఆజ్ఞాపించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశించారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధ్యికారులు నివేదించాలని సూచించారు మంత్రి నారా లోకేష్.వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే దుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు.

## రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవి



**అమరావతి, అక్టోబరు 29:** మొంథా తుఫానుదృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్.తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపా డారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

## జగన్ లండన్ పర్యటనపై సీబీఐ పిటిషన్




**హైదరాబాద్/అమరావతి, అక్టోబర్ 29:** అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడు (ఏ1), ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ వేసిన పిటిషన్‌పై న్యాయస్థానం (బుధవారం) తీర్పు ఇచ్చింది. సీబీఐ వేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. తన పెద్ద కుమార్తెను చూసేందుకు జగన్ ఈనెల 11న లండన్ వెళ్లిన విషయం తెలిసిందే. అయితే బెయిల్ షరతులను ఉల్లంఘిస్తూ జగన్.. తన సొంత ఫోన్ నెంబర్‌ను వెల్లడించలేదంటూ సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో మాజీ సీఎంకు మూడు సార్లు కాల్ చేశామని.. కానీ ఆయన ఇచ్చిన నెంబర్ పనిచేయలేదని సీబీఐ తెలిపింది.ఉద్దేశపూర్వకంగానే పని చేయని నెంబర్ ఇచ్చారని సీబీఐ వాదనలు వినిపించింది. ఇకపై జగన్ విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించింది. అయితే అసలు జగన్ ఫోన్ వాడరని.. గతంలో కూడా తన సిబ్బంది ఫోన్ నెంబర్లు ఇచ్చారని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న నాంపల్లి సీబీఐ కోర్టు... సీబీఐ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై ఈనెల 22న వాదనలు జరుగగా. కోర్టు ఈరోజు తీర్పునిచ్చింది.కాగా.. ఈనెల 1 నుంచి 30 తేదీ మధ్య 15 రోజుల పాటు లండన్‌లో ఉన్న తన పెద్ద కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా జగన్ కోరగా.. షరతులతో కూడిన అనుమతిని సీబీఐ కోర్టు ఇచ్చిన విషయం తెలిసిందే. పర్యటన వివరాలు, ఫోన్ నెంబర్లు, ఈమెయిల్ ఐడీ ఇవ్వడంతో పాటు పర్యటన ముగిసిన తర్వాత ప్రత్యక్షంగా కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఈనెల 11న జగన్ లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. అయితే విదేశీ పర్యటనలో ఉన్న జగన్‌కు సీబీఐ మూడు సార్లు ఫోన్ చేసినప్పటికీ అది కలవకపోవడంతో గత వారం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు విధించిన షరతులను జగన్ ఉల్లంఘించారంటూ సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది

## గోశాల నిర్వహణ సరిగ్గా లేదంటే అప్పుడు కేసులు పెట్టారు




**అమరావతి, అక్టోబరు 29:**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ చైర్మన్, వైసీపీ అధినేత భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన చైర్మన్ పదవి స్వీకరించినప్పటి నుంచి గోశాలలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. గోశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలన్న ఆలోచన తప్పే కదా అని ప్రశ్నించారు.గోశాల నిర్వహణ సరిగ్గా లేదు అనే విషయం బోర్డు దృష్టికి వచ్చింది అని టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు స్వయంగా చెప్పారని భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. గోశాల నిర్వహణకు ప్రత్యేక కమిటీని వేసి నిపుణుల కమిటీని వేసి గోశాలను స్వచ్ఛంద సేవా సంస్థలకు ఎవరికైనా సంస్థలకు ఇచ్చేటువంటి ఆలోచన ఉందన్నారని తెలిపారు. వచ్చే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుం టామని అన్నారని చెప్పారు.సరిగ్గా ఏప్రిల్ నెలలో నేను గోశాల నిర్వహణ సరిగ్గా లేనందువలన గోవులకు అపాయకర మైనటు వంటి పరిస్థితి వచ్చిందని.. గోవుల మరణాలు జరిగాయని చెప్పాను కదా అని ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డిని తనపై ఉసిగొల్పి గోవుల మరణం నేను ప్రకటించడం కారణంగా మత విద్వేషాలను, హిందూ ధార్మికతను దెబ్బతీస్తున్నానని, మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నాడు అని నామీద అనేక సెక్షన్లతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు రిజిస్టర్ కూడా చేశారని.. దానిపై విచారణకు కూడా హాజరయ్యానని పేర్కొన్నారు. నిన్న ప్రెస్‌మీట్‌లో బహిరంగంగా మీరు కూడా గోశాల నిర్వహణ సరిగ్గా లేదని అన్నారు కాబట్టి.. నా మీద ఏ సెక్షన్లతో కేసులు పెట్టారో.. అవే సెక్షన్లు మీకు కూడా వస్తాయని బీఆర్ నాయుడిని ఉద్దేశించి అన్నారు.గోశాల సంరక్షణ బాధ్యత సరిగ్గా లేదు అని చెప్పిన దానికి నామీద అనేక నిందారోపణలు వేశారని బీఆర్ నాయుడు అన్నారు. నన్ను గోశాలకు రానివ్వకుండా 8 మంది శాసనసభ్యులతో అక్కడ పెద్ద ఎత్తున రాద్ధాంతం చేయించి పాలకమండలి సభ్యులు కూడా అక్కడ ఉన్నారని తెలిపారు. నేను గతంలో చెప్పిందే బీఆర్ నాయుడు నిన్న మీడియా సమావేశంలో చెప్పారని అన్నారు.దాదాపు 70ఏళ్లుగా టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న గోశాల బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయిన తర్వాత నిర్వీర్యం అయిపోయిందని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దీన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలా అన్నటువంటి ఆలోచన రావటం కూడా తప్పే కదా అని ప్రశ్నిం చారు. మీ హయాంలో మీరు వైకుంఠ ఏకాదశి నిర్వహణను సరిగ్గా చేయలేరని.. గోశాలను సరిగ్గా నిర్వహించలేరని విమర్శిం చారు. అంటే మీ పాలకమండలి నిర్వాహంలో మీరు ఏ విషయాన్ని కూడా సమర్థవంతంగా చేయలేరని అన్నారు. ఒక వాస్తవాన్ని ప్రజలకు తెలియజే యాలనే ఆరోజు ప్రయత్నించానని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. కానీ నా మీద అకార ణంగా అనేక సెక్షన్లతో కేసులు పెట్టారని మండి పడ్డారు. కానీ ఇవాళ గోశాల నిర్వహణ సరిగ్గా లేదన్న వాస్తవాన్ని మీరే ఒప్పుకున్నారని స్పష్టం చేశారు. దీని ద్వారా మీరు నామీద పెట్టిన కేసుల న్నీ కూడా నన్ను భయపెట్టేందుకు పెట్టినవే అని అందరికీ తెలిసిందని వ్యాఖ్యానిం చారు. ఇలాంటి తప్పులు మీరెన్ని చేసినా ఒక పూర్వ చైర్మన్‌గా నా బాధ్యత అని స్పష్టంచేశారు.

## జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించారు



**అమరావతి, అక్టోబరు 29 :** గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి భేటీ అయ్యి తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో సమావేశం అయింది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్య ప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో) మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి అనగాని సత్యప్రసాద్.గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు లో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని స్పష్టం చేశారు మంత్రి అనగాని సత్యప్రసాద్.

# నితీష్ రిమోట్ కంట్రోల్ బీజేపీ చేతుల్లో ఉంది

**ముజఫర్‌పూర్:** బిహార్‌కు రెండు నెలలుగా ముఖం చూపించడం లేదంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తిప్పికొట్టారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఫేస్ చూపిస్తూ రిమోట్ కంట్రోల్ మాత్రం బీజేపీ తమ చేతుల్లో పెట్టుకుందని, సామాజిక న్యాయానికి పాతరేసిందని విమర్శించారు. ముజఫర్‌పూర్ లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, నితీష్ నాయకత్వం అంటూ బయటకు చూపిస్తూ అసలైన పవర్ అంతా తమ చేతుల్లోనే బీజేపీ పెట్టుకుందని, ఆయన ఫేస్ వాడుకుంటూ రిమోట్ తమ చేతుల్లో పెట్టుకుందని అన్నారు.సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకం బిహార్‌లో సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం లేవని, కేవలం ముగ్గురు నలుగురు బీజేపీ నేతలు రిమోట్ కంట్రోల్‌ను తమ చేతుల్లో పెట్టుకున్నారని రాహుల్ ఆరోపించారు. దీనిని దృష్టిలో ఉంచుకునే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తాను పార్లమెంటులో డిమాండ్ చేశానని చెప్పారు. ఇదే మాట లోక్‌సభలో ప్రధానమంత్రికి నేరుగా సూచించానని, అయితే ఆయన ఒక్క మాట కూడా



మాట్లాడలేదని అన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ పూర్తిగా వ్యతిరేకమని, దాన్ని వాళ్లు కోరుకోవడం లేదని తప్పుపట్టారు.

నితీష్ కుమార్ రెండు దశాబ్దాల పాలనలో బిహార్ ప్రజలు ఎలాంటి ప్రగతికి నోచుకోలేదని రాహుల్ విమర్శించారు. 'బిహార్‌లో సొంత ప్రజలకే భవిష్యత్తు లేదు. ఇది నిజం' అని అన్నారు. తాను బాగా వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని నితీష్ తరచు చెబుతుంటారని, అయితే ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో సైతం ఆయన విఫలమయ్యారని ఆరోపించారు. విద్య, ఆరోగ్యం. ఉపాధి విషయంలో నితీష్ గత 20 ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 'మీ కోసం ఏమి చేయని బిహార్ అవసరమా? అలాంటి బిహార్ మనకు అవసరం లేదు. ఆరోగ్యం, విద్య, ఉపాధి పుష్కలంగా ఉండే బిహార్ మనకు కావాలి' అని అన్నారు. కాగా, 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6,11 తేదీల్లో ఎన్నికలు జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# కారు లేని అబ్బాయిలతో అమ్మాయిలకు పెళ్లి చేయరు



**బెంగళూరు:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కారు లేని అబ్బాయిలకు తమ అమ్మాయిలను ఇచ్చి జనం పెళ్లి చేయబోరని అన్నారు. ఈ సామాజిక సమస్యను పరిష్కరించడానికే బెంగళూరు సొరంగం రోడ్డు ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష బీజేపీ ఈ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఎంపీ తేజస్వి సూర్య, మంగళవారం డీకే శివకుమార్‌ను కలిశారు. పర్యావరణానికి ముప్పు కలిగించే సొరంగం రోడ్డు ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బస్సులు, మెట్రో రవాణాను విస్తరించాలని సూచించారు.కాగా, బీజేపీ ఎంపీతో సమావేశం తర్వాత డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడారు. జనం కార్లు కొనడం వెనుక ఉన్న సామాజిక బాధ్యతలను తేజస్వి సూర్య అర్థం చేసుకోలేదని అన్నారు. 'మీరు మీ వాహనాన్ని తీసుకురాకుండా నేను ఆపగలనా? ఇది సామాజిక బాధ్యతకు సంబంధించిన విషయం. ప్రజలు తమ కుటుంబాలతో కలిసి తమ సొంత వాహనాల్లో ప్రయాణించడానికి ఇష్టపడతారు. వారు తమ కార్లను ఉపయోగించకుండా మనం నిరోధించగలమా? కార్లను ఇంట్లో వదిలి ప్రజా రవాణాను ఉపయోగించమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేయవచ్చు. ఎంతమంది దానిని నిజంగా అనుసరిస్తారో చూద్దాం. నేడు ప్రజలు తమ కుమార్తెలను కారు లేని అబ్బాయిలకు ఇచ్చి వివాహం చేయడానికి కూడా వెనుకాడతారు' అని అన్నారు. ఐటీ రాజధానిలో ట్రాఫిక్ సమస్యలకు సొరంగం రోడ్డు ప్రాజెక్టు దీర్ఘకాలిక పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

# అది మహాగర్‌బంధన్ కాదు దొంగబంధన్- ఆ కూటమి అధికారంలోకి వస్తే కార్యకర్తలు జైల్లో ఉంటారా

బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆర్?జేడీ, కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) సంస్థకు చెందిన కార్యకర్తలను మహాగర్ బంధన్ బిహార్‌లో అధికారంలోకి వస్తే జైలులోనే ఉంటారా? అని ప్రశ్నించారు. పట్నాలోని ఫుల్వారీ షరీఫ్‌లో పీఎఫ్ఐ కార్యకర్తలు చురుకుగా ఉన్నారని ఆరోపించారు. దర్భాంగాలో జరిగిన ర్యాలీలో మహాగర్ బంధన్‌పై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.'అది మహాగర్ బంధన్ కాదు దొంగ బంధన్"పీఎఫ్ఐ సంస్థను ఎన్‌డీఏ ప్రభుత్వమే నిషేధించింది. దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించి పీఎఫ్ఐ కార్యకర్తలను జైలులో పెట్టాం. బిహార్‌లో ఆర్‌జేడీ–కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే పీఎఫ్ఐ కార్యకర్తలు జైలులోనే ఉంటారా బీజేపీ చాలా మంది యువకులకు టికెట్లు ఇచ్చింది. కానీ ఆర్?జేడీ, కాంగ్రెస్ పార్టీలు యువతకు టికెట్లు ఇవ్వలేదు. ఎందుకంటే ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన కుమారుడు తేజస్వీ యాదవ్‌ను బిహార్ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్‌ను ప్రధానిగా చేయాలని కోరుకుంటున్నారు. లాలూ ప్రసాద్ దాణా, ల్యాండ్ ఫర్ జాబ్ స్కామ్‌లో ఉన్నారు. కాంగ్రెస్ రూ. 12 లక్షల కోట్ల అవినీతి కేసుల్లో చిక్కుకుంది. అది మహాగర్ బంధన్ కాదు 'దొంగ బంధన్" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.ఎన్‌డీఏ ప్రభుత్వం బిహార్‌లోని 8.52 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తుందని, మఖానా బోర్డును ఏర్పాటు చేసిందని అమిత్ షా తెలిపారు. గృహ వినియోగదారులకు 125 యూనిట్ల ఉచిత విద్యుత్?ను అందిస్తోందని గుర్తు చేశారు.



దర్భాంగాకు త్వరలో మెట్రో రైలు వస్తుందని, ఇప్పటికే విమానాశ్రయం నిర్మితమైం దని పేర్కొన్నారు. ఎయిమ్స్ నిర్మాణ దశలో ఉందని వెల్లడించారు. మిథిలాలో సీతాదేవి ఆలయం నిర్మిస్తున్నామని, ఆమె సందర్శించిన అన్ని ప్రదేశాలు రామ్ సర్క్యూట్‌కు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. ఎన్?డీఏ సర్కార్ ప్రభుత్వం మైథిలికి అధికారిక హెూదా ఇచ్చిందని అన్నారు."550 ఏళ్లు రామ్ లల్లా ఒక గుడారంలో ఉన్నాడు. మేము అయోధ్యలో ఒక గొప్ప రామాలయాన్ని నిర్మించాం. ఆర్జేడీ, కాంగ్రెస్, టీఎంసీ, బీఎస్పీ, ఎస్పీ రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించాయి. కాంగ్రెస్, లాలూ ప్రసాద్ యాదవ్ అండ్ కంపెనీ 70 ఏళ్లుగా ఆర్టికల్ 370ని రక్షించాయి. దాన్ని 2019 ఆగస్టు 5న శాశ్వతంగా రద్దు చేశాం. శత్రుదేశం పాక్?పై ఒకసారి సర్జికల్ స్ట్రైక్ చేశాం. మరొకరి వైమానిక దాడులు జరిపాం. మూడోది ఆపరేషన్ సిందూర్. ఈ చర్యల ద్వారా శత్రుదేశానికి తగ్గిన బుద్ధి చెప్పాం." అని అమిత్ షా వ్యాఖ్యానించారు.నెహ్రూ జయంతికి అదే తగిన నివాళి : రాజ్ నాథ్ సింగ్బిహార్‌లో ఎన్డీఏ 2/3 వంతు మెజారిటీ సాధించి నవంబర్ 14న నెహ్రూ పుట్టినరోజున ఆయనకు తగిన నివాళి అర్పిస్తుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తెలిపారు. బిహార్‌కు గూండా రాజ్ అవసరం లేదని ఎద్దేవా చేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ఆర్జేడీ జంగిల్ రాజ్ పాలన వల్ల జరిగిన నష్టాన్ని అరికట్టడంలో చాలావరకు విజయం సాధించారన్నారు. ప్రతిపక్ష పార్టీలుచొరబాటుదారుల ఓట్లను పొందాలనుకుంటున్నాయని విమర్శించారు. పట్నాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మహాగర్ బంధన్ పై రాజ్ నాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."ఆర్జేడీ ప్రపంచవ్యాప్తంగా బిహార్‌ను అప్రతిష్టపాలు చేసింది. బిహార్?ను ఆటవిక రాజ్యం రోజులకు తీసుకెళ్తారా? లేదా అభివృద్ధి మార్గంలో కొనసాగిస్తారా?. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఆర్జేడీ బూటకపు హామీ ఇచ్చింది. నీతీశ్ 20 ఏళ్ల పాలనలో ఆయనపై ఎటువంటి అవినీతి ఆరోపణ రాలేదు. లాలూ కుటుంబం మొత్తం అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహాగర్ బంధన్ అధికారంలోకి వస్తే వక్ఫ్ చట్టాన్ని రద్దు చేస్తామని తప్పుడు వాగ్దానం చేసింది. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని వారు రద్దు చేయలేరు. బీజేపీ మత, కుల రాజకీయాలను పాల్పడదు. న్యాయమైన, స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తుంది. ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హెూదా ఇచ్చింది రాహుల్ గాంధీ కాదు, ప్రధాని మోదీ" అని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

# బాలిక పైనుంచి కారు నడిపిన మైనర్ బాలుడు



**అహ్మదాబాద్:** మైనర్ బాలుడు కారు డ్రైవ్ చేశాడు. ఒక వీధి మలుపులో మూడేళ్ల బాలిక పైనుంచి కారు నడిపాడు.అదృష్టవశాత్తు ఆ బాలిక ప్రాణాలతో బయటపడింది. అయితే కారు నడిపిన ఆ బాలుడిపై ఆ చిన్నారి తల్లిదండ్రులు దాడి చేశారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం శివ్ బంగ్లా రెసిడెన్షియల్ ప్రాంతంలోని వీధిలో కొందరు పిల్లలు ఆడుకుంటున్నారు.కాగా, ఒక మైనర్ బాలుడు కారు డ్రైవ్ చేశాడు. వీధి మలుపు వద్దకు మూడేళ్ల బాలిక వచ్చింది. టర్న్ తీసుకుంటున్న కారును చూసి వెనుకకు పరుగెత్తింది. అయితే ఆ బాలుడు ఆ బాలిక పైనుంచి కారు నడిపాడు. అదృష్టవశాత్తు కారు టైరు కింద ఆ చిన్నారి పడలేదు. కారు మధ్యలో పడిన బాలిక దాని వెనుక నుంచి బయటకు వచ్చింది.మరోవైపు ఇది చూసిన స్థానికులు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. కారు దిగిన ఆ బాలుడు, బాలిక గాయపడిందా? అన్నది పరిశీలించాడు. ఇంతలో ఆ చిన్నారి తల్లిదండ్రులు అతడ్ని చుట్టుముట్టి కొట్టారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైనర్ బాలుడు నడిపిన కారు యజమానిని గుర్తించి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి తెలిపారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బీజేపీ నేత హంతకులు ఎన్‌కౌంటర్‌లో అరెస్ట్



**భోపాల్:** బీజేపీ నేతను హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటకీయ ఎన్‌కౌంటర్ తర్వాత వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కాల్పుల్లో గాయపడిన హంతకులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో కాట్నీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ జిల్లా పిచ్ఛా మోర్చా మండల అధ్యక్షుడు నీలేష్ రజక్ మంగళవారం హత్యకు గురయ్యారు. కైమోర్‌లోని మార్కెట్ వద్ద బైక్‌పై వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. బైక్‌పై వచ్చిన ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు గన్‌తో కాల్పులు జరిపి రజక్‌ను హత్య చేశారు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయారు. ఈ సంఘటన నేపథ్యంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి.కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. అక్రమ్ ఖాన్, ప్రిన్స్ జోసెఫ్‌లను నిందితులుగా గుర్తించారు. కాట్నీలోని కఠ్వారా సమీపంలో హైస్పీడ్ ఛేజింగ్ తర్వాత పోలీసులు వారిని చుట్టుముట్టారు. నిందితులు కాల్పులు జరుపగా ప్రతిగా కాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడిన అక్రమ్ ఖాన్, ప్రిన్స్ జోసెఫ్‌లను చికిత్స కోసం జబల్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరోవైపు లవ్‌జిహాద్ కేసులో జోక్యం చేసుకున్నందుకు నీలేష్ రజక్‌ను నిందితులు హత్య చేసినట్లు బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంజయ్ పాఠక్ ఆరోపించారు. ఒక వ్యక్తి తన వెంటపడి వేధిస్తున్నట్లు స్కూల్ బాలిక నీలేష్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. దీంతో ఆయన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిందితుడిపై చర్యలకు డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నీలేష్‌ను రోడ్డు మధ్యలో కాల్చి చంపుతానని నిందితుడు హెచ్చరించాడని, నెలన్నర తర్వాత ఆ విధంగా హత్య చేశాడని సంజయ్ పాఠక్ ఆరోపించారు. అయితే బీజేపీ నేత హత్యలో మరో నిందితుడు ప్రిన్స్ జోసెఫ్‌పై కేసు నమోదైనట్లు తెలుసుకున్న అతడి తండ్రి నెల్సన్ జోసెఫ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.


# తొలి విడత బరిలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు, 14మంది మంత్రులు- వీరి ప్లస్‌లు, మైనస్‌లు ఏంటి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సహా 16 మంది మంత్రుల భవితవ్యం తేలనుంది. నవంబరు 6న 121 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుండగా, ప్రధానమైన 16 సీట్ల వైపే అందరి చూపులు ఉన్నాయి. వీటిలో 11 చోట్ల బీజేపీ మంత్రులు, 5 చోట్ల జేడీయూ మంత్రులు పోటీ చేస్తున్నారు. ఈ జాబితాలో డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా కూడా ఉన్నారు. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్న స్థానంలోనూ తొలివిడతలోనే ఓటింగ్ జరగనుంది. రాష్ట్ర మంత్రుల భవితవ్యం ఎలా ఉండబోతోంది వారి ప్లస్‌లు, మైనస్‌లు ఏమిటి ఆయా సీట్లలో ఫలితాలను ఏయే అంశాలు ప్రభావితం చేయబోతున్నాయి ఈ కథనంలో తెలుసుకుందాం.డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి : తారాపుర్‌బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సొంత జిల్లా ముంగేర్‌లోని తారాపుర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానంతో సామ్రాట్ చౌదరి తల్లిదండ్రులకు బలమైన బంధం ఉంది. ఆయన తండ్రి శకుని చౌదరి 23 ఏళ్ల పాటు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలు అందించారు. 1985 నుంచి 2015 మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సమతా పార్టీ, ఆర్‌జేడీ, హిందుస్థానీ అవామ్ మోర్చాల నుంచి శకుని చౌదరి ఎన్నికయ్యారు. శకుని చౌదరి సతీమణి, సామ్రాట్ చౌదరి తల్లి పార్వతీదేవి కూడా తారాపుర్ స్థానం నుంచి మూడేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.2019లోనే బీజేపీలో శకుని చౌదరి




జాయిన్ అయ్యారు. గత 30 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ సీటును బీజేపీ గెలవలేదు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ తారాపుర్ నుంచి జేడీయూ పార్టీ అభ్యర్థే గెలిచారు. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కోసం ఈ సీటును బీజేపీకి జేడీయూ ఇచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆయనకు ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత ప్రభావం ఆయనపై పడుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ అసమ్మతిని చల్లార్చడానికి ఇటీవలే బీజేపీ పెద్దలు ప్రయత్నాలు చేశారు. ఈ సవాళ్లను ఎదురీది ఆయన గెలిస్తే, బీజేపీలో విజయ్ కుమార్ సిన్హా స్థాయి మరింత పెరుగుతుంది. మళ్లీ ఉప ముఖ్యమంత్రి ఛాన్స్ దక్కుతుంది.ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే : సివాన్‌బిహార్ ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సివాన్ స్థానం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. సివాన్ అనేది మంగళ్ పాండే సొంత జిల్లా. ఆరోగ్యశాఖ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలే తనను గెలిపిస్తాయని ఆయన అంటున్నారు. ఈ ఎన్నికల్లో మంగళ్ పాండే గెలిస్తే, ఆయన మంత్రి కాకుండా ఎవరూ ఆపలేరు. రాష్ట్రం నుంచి కేంద్ర స్థాయి వరకు బీజేపీలో ఆయనకు బలమైన పట్టు ఉంది. సీఎం నీతీశ్ కుమార్‌తోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే కీలకమైన ఆరోగ్యశాఖను మంగళ్ పాండేకు కేటాయించారు.రహదారుల శాఖ మంత్రి నితిన్ నవీన్ : బంకీపుర్‌బిహార్ రహదారుల నిర్మాణ శాఖ మంత్రి నితిన్ నవీన్ బంకీపుర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ స్థానం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆయన హ్యాట్రిక్ కొట్టారు. 2006 అసెంబ్లీ ఉప ఎన్నికలో, 2010, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నవీన్ గెలిచారు. ఈయన తండ్రి నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బీజేపీ సీనియర్ నేత. 1995, 2000, 2005 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బంకీపుర్ ఎమ్మెల్యే అయిన రికార్డు నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా సొంతం. మొత్తం మీద ఈ స్థానంలో నితిన్ నవీన్ కుటుంబానికి బలమైన పట్టు ఉంది. సామాజిక, కుల సమీకరణాలు సైతం ఆయనకు అనుకూలంగా ఉన్నాయి. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఈజీగా గెలిచే అవకాశాలు ఉన్నాయి.

# మంటల్లో దగ్ధమైన బస్సు డ్రైవర్ అలెర్ట్‌తో ప్రయాణికులు సురక్షితం



**ముంబై:** ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన లగ్జరీ బస్సుకు మంటలు అంటుకున్నాయి. అయితే డ్రైవర్ అలెర్ట్‌తో అందులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం ఆ బస్సు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన లగ్జరీ స్లీపర్ బస్సు ముంబై నుంచి జల్నాకు వెళ్తున్నది. బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో నాగ్‌పూర్ జాతీయ రహదారిలో ఆ బస్సుకు మంటలు అంటుకున్నాయి. కాగా, మంటలను గమనించిన డ్రైవర్ హుస్సేన్ సయ్యద్ అలెర్ట్ అయ్యాడు. బస్సును వెంటనే రోడ్డు పక్కన ఆపాడు. అందులో ఉన్న 12 మంది ప్రయాణికులను సకాలంలో నుంచి దించివేశాడు. ఆ తర్వాత ఆ బస్సు మంటల్లో పూర్తిగా కాలిపోయింది.మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న హైవే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. అంబులెన్సులు కూడా అక్కడకు చేరుకున్నాయి. ప్రయాణికులంతా క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.కాగా, బస్సు కాలిపోవడానికి కారణం ఏమిటన్నదని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన వల్ల ఆ జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. మరోవైపు మంటల్లో కాలుతున్న బస్సు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రూ. 500కే గ్యాస్ సిలిండర్- బీజేపీ రిమోట్ కంట్రోల్‌లో నీతీశ్‌కుమార్ ప్రభుత్వం

**బిహార్ :**భారతీయ జనతా పార్టీ బిహార్‌లో రిమోట్ కంట్రోల్ ద్వారా నీతీ శ్‌కుమార్ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అధికారం కోసం నీతీశ్ కుమా ర్‌ను ఆ పార్టీ వాడుకుంటోందని విమర్శించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పుర్ సభలో అగ్రనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాపై రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్ సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు."బిహార్‌లో బిహారీలకు ఎలాంటి భవిష్యత్తు లేదు. ఇది వాస్తవం. బిహార్‌లో 20ఏళ్లుగా నీతీశ్ కుమార్ ప్రభు త్వాన్ని నడిపిస్తున్నారు. ఆయన తనను తాను వెనుకబడినవర్గంగా చెప్పుకు ంటారు. నేను మిమ్మల్ని అడగాలనుకుంటున్నాను. బిహార్‌లో విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసం గత 20ఏళ్లలో నీతీశ్ కుమార్ ఏం చేశారో చెప్పండి. మీకు ఇక్కడ ఏమీ దొరక్కపోయినా అదానీకి మాత్రం ఒకట్రొండు రూపాయలకు భూమి లభిస్తుంది. మీకు మాత్రం ఉద్యోగాలు లేవు. అలాంటి బిహార్ మనకొద్దు. మనకు ఆరోగ్యం, విద్య,



ఉపాధి లభించే బిహార్ కావాలి. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు."రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతరూ. 500కే గ్యాస్ సిలిండర్మహాగర్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిహార్‌లో వలసలకు ముగింపు పలుకుతామని %=జీణ% అగ్రనేత తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. బిహార్‌ను నేరరహితంగా, అవినీతిరహితంగా మారుస్తామన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే బిహార్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మారుస్తానని తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని ఎద్దేవా చేశారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని, బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు."20ఏళ్ల నీతీశ్ కుమార్, 11ఏళ్ల మోదీ పాలన తర్వాత కూడా బిహార్ దేశంలోనే అత్యంత పేదరాష్ట్రంగా ఉంది. బిహార్‌లో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ధరలు, వలసలు ఎక్కువగా ఉన్నాయి. తేజస్వీకి ఒక్క అవకాశం ఇస్తే ఉద్యోగం గ్యారంటీ. ప్రభుత్వం ఏర్పాటైన 20రోజుల్లో చట్టం తెస్తాం. ఏ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం లేదో ఆ కుటుంబానికి ఉద్యోగం ఇస్తాం."

# ఓటర్ల జాబితా సవరణలు అవసరమే !

ఓటరు నమోదు ప్రక్రియలో లోపాలను సరిచేయడంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికీ పక్కా ప్రణాళిక లు చేపట్టడం లేదు. ఆధార్ తరహాలో పర్మినెంట్ నంబర్ వచ్చేలా, మార్పులు చేర్పులు చేసుకునేలా వ్యవస్థను పటిష్టం చేయడం లేదు. సాంకేతికంగా ఇంతగా అభివృద్ధి చెందిన దశలో ఇసి సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదు. బీహార్‌ల చేపట్టిన ఓటర్ల సవరణ సర్ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే అందులో విపక్ష కాంగ్రెస్ పార్టీ కుట్రకోణం కూడా ఉంది. ఓట్లను తొలగిస్తే ప్రజలు తిరుగుబాటు చేయాలి. తమ ఓట్లు గల్లంతు అయ్యాయని చెప్పాలి. కానీ ఎక్కడా ఇలాంటి ఆరోపణలు రాలేదు. ఒకవేళ ఒకటిరెండుచోట్ల వచ్చినా, స్థానిక అధికారులను కలిసి వారు తమ ఓటును పునరుద్ధరించుకున్నారు. పెద్ద మొత్తంలో ఓట్లు గల్లంతు అయినట్లుగా ..ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేసి, అభాసుపాలయిన రాహుల్ గాంధీ ఎక్కడా ఓట్ల గల్లంతుపై ఒక్కటంటే ఒక్క అఫిడవిట్ దాఖలు చేయలేకపోయారు. సుప్రీం కూడా ఇదే సూచించింది. ఓట్లు గల్లంతయిన వివరాలను సమర్పించాలని కోరితే రాహుల్ ఇప్పటికీ ముందుకు రాలేకపోయారు. అంటే ఇందులో ప్రచారయావ తప్ప నిజాలు లేవని తెలుస్తోంది. ఈ క్రమంలో దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశంలో చనిపోయిన వారి ఓట్లతో పాటు అక్రమంగా చొరబాటు ద్వారా వచ్చిన వారి ఓట్లను గుర్తించి తొలగిచాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీపడాల్సిన అవసరం లేదు. మన ఓటర్ల జాబితాలో దేశ విద్రోహశక్తులు చేరి, మన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే చర్యలు వ్యతిరేకించాల్సిందే. రోహింగ్యాలు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి తిష్టవేసిన వారి ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాల్సిందే. ఎన్నికల పక్రియకు రెండు నెలల ముందు బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్‌పై విమర్శలు వెల్లువెత్తడంతో అత్యున్నత న్యాయస్థానంలో పలు కేసులు దాఖలయ్యాయి. విచారణ చేపట్టారు. ఓట్ల తొలగింపు ఆధారాలు చూపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని విపక్షనేత రాహుల్‌కు సుప్రీం సూచించింది. అయితే దీనిపై ఆయన ఒక్క అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు. ప్రస్తుత దశలో వివిధ రాష్ట్రాల్లో 51 కోట్ల మందిపైగా ఓటర్ల వివరాలు నిగ్గుతేల్చే ఎస్‌ఐఆర్‌ను చేపట్టడం ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధతను చాటుకోవడంగానే చూడాలి. ఈ వ్యవహారంలో రాజకీయ పార్టీలు తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానాలి. స్థానిక సంస్థలకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎస్‌ఐఆర్ చేపట్టవద్దని కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదే. ఇది ఓ రకంగా ఓఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుంది. ఎవరు ఓటరో కాదో తేల్చుకునే బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రసాజ్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిచేయడం అత్యవసరం. ప్రజలు తమ ఉపాధి, విద్య, ఉద్యోగం తదితర అవసరాల కోసం అనేక ప్రాంతాలకు వెళుతుంటారు. కొంతమంది చనిపోవడం, 18 ఏళ్లు నిండినవారు కొత్తగా నమోదు కావడం కూడా జరుగుతుంది.




ఈ క్రమంలో ఓటర్ల జాబితా ఆధునీకరణ పక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా, రాజకీయ పక్షపాత రహితంగా, అనుమానాలకు తావివ్వని విధంగా చేపట్టాల్సిందే. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతమైన ఎన్నికలు భారత రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిది. వాటిని నిర్వహించే ఎన్నికల కమిషన్ ఈ వ్యవస్థను బలోపేతం చేస్తూ పోవాల్సిందే. అయితే శేషన్ లాంటి వారు ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో పారదర్శక ఎన్నికలకు అవకాశం ఏర్పడింది. ఆ తరవాత ఎన్నికల కమిషనర్లుగా వచ్చిన వారెవ్వరూ శేషన్ అడుగుజాడల్లో నడవలేదు. ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ఎన్నికల కమిషనర్ల నియామకాలను చేపట్టే విధానాన్ని మోడీ ప్రభుత్వం మార్పు చేసింది. సిజెఐని తొలగించి, ఆ స్థానంలో సీనియర్ కేబినెట్ మంత్రిని సభ్యుడిగా చేర్చింది. ఈ విధానం సరికాదని, ఎన్నికల కమిషనర్ల నియామకంలో అధికార పార్టీకి అనుచితమైన అధికారం ఉండకూడదని ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును పక్కనపెడుతూ పార్లమెంటులో చట్టం చేసింది. బీహార్ ఎస్‌ఐఆర్ పక్రియపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వనే లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో తాజాగా దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్ చేపట్టడం వల్ల కొందరికి అనుమానాలు రావచ్చు. కానీ ఓటర్ల జాబితాలను నవీకరించుకోవాలన్న సంకల్పాన్ని నిలదీయలేం. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఏవైనా అభ్యంతరాలను పక్కన పెడితే నిలదీయాలి. అర్హులైన వారి ఓట్లు గల్లంతయితే అడగాలి. అంతేగానీ ప్రక్రియను చేపట్టడాన్ని నిలదీయడం లేదా బహిష్కరించడం ఫెడరలిజానికి గొడ్డలిపెట్టు. ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

## తీర ప్రాంతాలో విపరీతమైన ఆదురుగాలులు

**• రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**• అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు**

**విశాఖపట్టణం,అక్టోబర్29:** మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

**• పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి**

**• ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు**



**విజయవాడ,అక్టోబర్29:** 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మి చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది.

## సహకార స్ఫూర్తితోనే దేశ శ్రేయస్సు

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ తొక్కి పెట్టడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, దానిపై భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు లేఖ రాయడం వంటివి ఇటీవల కేంద్ర%-%రాష్ట్ర సంబంధాలను మరోసారి చర్చనీయాంశం చేశాయి. ఈ వివాదాన్ని మరింత పెంచాయి. పహల్గాం ఉగ్రదాడి తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా, ఐక్యంగా నిలబడింది. కానీ కశ్మీర్‌లో కేంద్ర హోం మంత్రి జరిపిన సమీక్షా సమావేశానికి మాత్రం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలవకపోవడం 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు మోదీ ప్రభుత్వం ఇస్తున్న విలువ'కు అద్దం పడుతోంది. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అమలు కావాలంటే ఏకీకృత మార్కెట్, జీఎస్టీ ఏక పన్ను వంటి కేంద్రీకృత విధానాలు అవసరం. రాష్ట్రాలు వేర్వేరు విధానాలు అవలంబించడం వీటి అమలుకు ప్రతిబంధకంగా ఉంటుంది.కేంద్రం, రాష్ట్రాలు పరస్పర విభేదాలతో కాకుండా సహకారంతో పనిచేయాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఫెడరల్ వ్యవస్థ అయినా, అమెరికా, కెనడా వంటి క్లాసికల్ ఫెడరల్ వ్యవస్థలతో పోలిస్తే భిన్న స్వభావం కలిగి ఉంది. ఇది సహకార ఫెడరలిజం అనే భావనపై ఆధారపడినా, ఆచరణలో కేంద్రాధిపత్యంగా మారింది. ఈ కారణంగా కాలక్రమంలో కేంద్ర%-%రాష్ట్ర సంబంధాల్లో విభేదాలు, వివాదాలు, ఆర్థిక అసమానతలు, గవర్నర్ల రాజకీయ పాత్ర వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.నేడు రాష్ట్రాల అభివృద్ధి ప్రాధాన్యాలకు విరుద్ధంగా మోదీ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తోంది. రాష్ట్రాలను సంప్రదించకుండానే వాటి పరిధిలోని సహకార రంగం, ఉమ్మడి జాబితాలోని విద్య, వైద్యం వంటి రంగాలలో ఏకపక్ష నిర్ణయాలు చేస్తోంది. అంతర్ రాష్ట్ర మండలి అటకెక్కింది. ప్లానింగ్ కమిషన్ రద్దయి, దాని స్థానంలోని నీతీ ఆయోగ్ పూర్తిగా ఏకపక్ష సంస్థగా రూపుదిద్దుకుంది.రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే పథకాలకు కేంద్ర నిధులు నిలిపివేయడం లేదా రాజకీయ ప్రేరణతో ఆలస్యం




చేయడం వంటివి సాధారణమయ్యాయి. రాజ్యాంగంలోని ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు, నీతీ ఆయోగ్ సాయంతో వచ్చే నిధుల పంపిణీ పక్షపాత ధోరణితో ఉన్నాయి. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు తాము ఎక్కువ పన్ను వసూలు చేస్తున్నా, తమకు కేంద్రం నుంచి తక్కువ నిధులు వస్తున్నాయని విమర్శిస్తున్నాయి. రాష్ట్రాల అధికారాలను నామమాత్రం చేసి, మోదీ ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తోంది. ఫైనాన్స్ కమిషన్ ప్రతి అయిదేళ్లకోసారి కేంద్ర%-%రాష్ట్ర ఆదాయాన్ని పంచుతుంది. జనాభా ఆధారంగా దీనిని పంచడంతో, జనాభా నియంత్రణ పటిష్ఠంగా పాటించిన తమకు నష్టం జరుగుతోందని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలు వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో రాష్ట్రాల వాటాను మోదీ ప్రభుత్వం ఏకపక్షంగా పెంచడం వల్ల పేద రాష్ట్రాలకు భారమవుతోంది. జీఎస్టీ పరిహారం నిలిపివేయడం కూడా రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యంపై ప్రభావం చూపుతోంది. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్‌ఐఏ వంటి కేంద్ర సంస్థలు రాష్ట్ర అనుమతి లేకుండా దర్యాప్తులు, అరెస్టులు చేయడం ద్వారా రాజకీయ దుర్వినియోగం జరుగుతోంది. గవర్నర్ పదవిని రాజ్యాంగం 'రాష్ట్ర నామమాత్ర ప్రధాన అధికారి'గా పేర్కొన్నప్పటికీ, వాస్తవంలో అది కేంద్రానికి అనుబంధమైన రాజకీయ సాధనంగా మారింది. కేంద్రం నియమించిన గవర్నర్, చాలాసార్లు ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలతో విభేదిస్తూ పనిచేస్తున్నారు. బిల్లులను దీర్ఘకాలం అడ్డుకోవడం, సభలో మెజారిటీ నిరూపణపై జోక్యం, ప్రభుత్వం ఏర్పాటు, రద్దు విషయాల్లో రాజకీయ ప్రభావం వంటి వివాదాస్పద నిర్ణయాలకు గవర్నర్లు కేంద్రంగా మారారు. ఇటీవల తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఇటువంటి ఉదాహరణలు కనిపించాయి.

# భారత్-ఆస్ట్రేలియా తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణం



కాన్‌బెర్రా వేదికగా భారత్-ఆస్ట్రేలియా తొలి 20టీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. మ్యాచ్‌ను తిరిగి ప్రారంభించే అవకాశం లేకపోవడంతో మ్యాచ్‌ను నిలిపివేస్తున్నట్లు అంపైర్లు వెల్లడించారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ఆస్ట్రేలియా మొదట బౌలింగ్ ఎంచుకుంది. వర్షం మ్యాచ్‌కు రెండుసార్లు అంతరాయం కలిగించింది. ఐదు ఓవర్ల తర్వాత మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. ఆ తర్వాత అంపైర్లు రెండు ఓవర్లు కుదించి.. 18 ఓవర్ల మ్యాచ్ ఆడించాలని నిర్ణయించారు. తిరిగి మ్యాచ్ ప్రారంభమైంది. భారత్ 9.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 67 పరుగులు చేసింది. మరోసారి భారీ వర్షం కురవడంతో మ్యాచ్ నిలిచిపోయింది. తిరిగి మ్యాచ్‌ను ప్రారంభించే పరిస్థితి లేకపోవడంతో మ్యాచ్‌ను అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. రెండో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆట ఆగిపోయే సమయానికి గిల్, సూర్యకుమార్ జోడీ 62 పరుగులు జోడించారు. సూర్యకుమార్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. గిల్ 20 బంతుల్లో.. నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్ సహాయంతో 37 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మ 19 పరుగుల వద్ద నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. సిరీస్‌లో రెండుజట్ల మధ్య మూడో టీ20 మ్యాచ్ ఈ నెల 31న మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగనున్నది.



## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్

ముంబై: రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ మెన్స్ వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానాన్ని క్రైవసం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ మూడో మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించిన రోహిత్ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకాడు. ఆ మ్యాచ్‌లో కోహ్లితో కలిసి రోహిత్ దుమ్మురేపిన విషయం తెలిసిందే. ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్, ఇండియన్ కెప్టెన్ శుభమన్ గిల్‌ను ర్యాంకింగ్స్‌లో రోహిత్ ఓవర్‌టేక్ చేశాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ర్యాంకింగ్స్‌లో పైచేయి సాధించాడు781 రేటింగ్ పాయింట్లు సాధించాడు రోహిత్ శర్మ? ఇక ఇబ్రహీం 764 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లి మాత్రం 725 పాయింట్లతో బ్యాటింగ్ ర్యాంకుల్లో ఆరో స్థానంలో ఉన్నాడు. 38 ఏళ్ల బ్యాటర్ రోహిత్ తన కెరీర్‌లో తొలిసారి వన్డే ర్యాంకుల్లో టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ఇటీవల ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ సిరీస్ అవార్డు గెలుచుకున్నాడతను. ఆ సిరీస్‌లో అతను 101 సగటుతో మొత్తం 202 రన్స్ స్కోరు చేశాడు. వన్డే బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో నిలవడం శుభదాయకం అవుతుంది. వన్డే భవిష్యత్తుపై అనుమానాలు కమ్ముకున్న నేపథ్యంలో .. రోహిత్ టాప్ ర్యాంకులో నిలవడం గమనార్హం. వన్డే కెప్టెన్సీని గిల్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. రోహిత్ వన్డేల నుంచి రిటైర్ అవుతున్న ఊహాగానాలు కూడా వినిపించాయి. కానీ ఆసీస్ సిరీస్‌తో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడతను.

# సూర్య 150 రోహిత్ రికార్డ్‌నే బ్రేక్ చేసేశాడుగా




భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లోనే, భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ ఘనతను సాధించాడు. అతను ప్రత్యేక జాబితాలో స్థానం సంపాదించాడు. ప్రపంచంలో ఇంతకు ముందు నలుగురు ఆటగాళ్ళు మాత్రమే సాధించిన ఘనతను సూర్యకుమార్ యాదవ్ సాధించాడు. అతను రోహిత్ శర్మను కూడా అధిగమించాడు. చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన టీ20 కెరీర్‌లో 150 సిక్సర్లు బాదాడు. ఈ మైలురాయిని చేరుకున్న ప్రపంచంలో ఐదవ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదడం ద్వారా అతను ఈ ఘనతను సాధించాడు. సూర్యకుమార్ సాధించిన అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే, టీ20లో 150 సిక్సర్లు బాదిన భారత జట్టు తరపున రెండో ఆటగాడిగా నిలిచాడు. అతని కంటే ముందు, ఈ ఘనతను భారత కెప్టెన్ రోహిత్ శర్మ సాధించాడు. అయితే, ఇన్నింగ్స్ పరంగా సూర్య రోహిత్‌ను అధిగమించాడు. రోహిత్ ఈ మైలురాయిని 111 ఇన్నింగ్స్‌లలో సాధించగా, సూర్యకుమార్ కేవలం 86 ఇన్నింగ్స్‌లలోనే సాధించడం గమనార్హం. దీంతో భారత జట్టు తరపున 150 టీ20ఐ సిక్సర్లు కొట్టిన అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్‌గా కూడా అతను నిలిచాడు. టీ20ఐ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన టీ20ఐ సిక్సర్ల రికార్డు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన మహ్మద్ వసీం పేరిట ఉంది. అతను కేవలం 66 ఇన్నింగ్స్‌లలో 150 సిక్సర్లు కొట్టాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ రెండు సిక్సర్లు బాది కొత్త రికార్డు సృష్టించాడు. తన టీ20 కెరీర్‌లో 150 సిక్సర్లను చేరుకుని ప్రత్యేక జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ రెండు సిక్సర్లు బాది కొత్త రికార్డు సృష్టించాడు. తన టీ20 కెరీర్‌లో 150 సిక్సర్లను చేరుకుని ప్రత్యేక జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ రెండు సిక్సర్లు బాది కొత్త రికార్డు సృష్టించాడు. తన టీ20 కెరీర్‌లో 150 సిక్సర్లను చేరుకుని ప్రత్యేక జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. సూర్యకుమార్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన మార్టిన్ గుప్టిల్ 101 ఇన్నింగ్స్‌లలో, రోహిత్ శర్మ 111 ఇన్నింగ్స్‌లలో, ఇంగ్లాండ్‌కు చెందిన జోస్ బట్లర్ 120 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనతను సాధించాడు. అంతేకాకుండా, పూర్తి సభ్య జట్లలో, సూర్య 150 సిక్సర్లు కొట్టిన అత్యంత వేగవంతమైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. గర్భంతో 145 కేజీల డెడ్‌లిఫ్ట్ పోటీలకు.. కట్‌చేస్తే. మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్. ఈ మ్యాచ్ సూర్యకుమార్ యాదవ్‌కు చాలా విధాలుగా ప్రత్యేకమైనది. అతను తన మునుపటి ఐదు మ్యాచ్‌లలో 20 పరుగులు చేయలేకపోయాడు. కానీ, ఈ మ్యాచ్‌లో 30ం పరుగులు సాధించగలిగాడు. 2025 ఆసియా కప్ సమయంలో, అతను ఏడు మ్యాచ్ లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఒక్కసారి మాత్రమే 20 పరుగులు దాటాడు. అతను 100 పరుగుల మార్కును దాటంలిగాడు. కానీ, ఈ మ్యాచ్‌లో బలమైన పునరాగమనం చేయగలిగాడు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర



గత మూడు రోజులుగా కొండదిగుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో తులంపై గరిష్ఠంగా రూ.700 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కె ట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన పది గ్రాముల ధర రూ.760 పెరిగి రూ.1,21,580కి చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.700 పెరిగి రూ.1,11,450గా నమోదైంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,730గా, 22 క్యారెట్ల పది గ్రాముల పుత్తడి ధర రూ.1,11,600గా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.60 లక్షల వద్ద కొనసాగుతోంది. కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోవడంతోపాటు అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గిన విషయం తెలిసిందే. మంగళవారం దేశీయంగా తులం బంగారంపై ఏకంగా రూ.4వేలు తగ్గింది. గత రెండు రోజుల్లో గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 200 డాలర్లకు పైగా తగ్గడంతో 3,887 డాలర్లకు పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా పసిడి ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. 880 మెట్రిక్ టన్నులకు. ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దగ్గరున్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నులకు చేరాయి. గడిచిన ఏడాది కాలంలో 25.45 మెట్రిక్ టన్నులు పెరిగినట్టు మంగళవారం 2025 ఏప్రిల్-సెప్టెంబర్ విదేశీ మారకపు నిల్వల నిర్వహణపై విడుదలైన ఆర్బీఐ అర్ధ వార్షిక నివేదిక తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్ ఆఖర్లో ఆర్బీఐ వద్ద 854.73 మెట్రిక్ టన్నులుగా ఉన్న పసిడి నిల్వలు.. ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి 880.18 మెట్రిక్ టన్నులకు పెరిగాయి. ఇందులో 575.82 మెట్రిక్ టన్నులు దేశీయంగానే ఉండగా, మిగతా వాటిని విదేశాల్లో ఆర్బీఐ నిల్వ చేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 290.37 మెట్రిక్ టన్నులుండగా, 13.99 మెట్రిక్ టన్నులు గోల్డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. ఈ సెప్టెంబర్ 30 నాటికి ఆర్బీఐ ఫారెక్స్ నిల్వల్లో బంగారం వాటా 13.92 శాతంగా ఉన్నది.

# క్రెడిట్ కార్డు ఈఎమ్ఐతో షాపింగ్ చేస్తున్నారా




ఏదైనా షాపింగ్ లేదా కొనుగోలు చేసినప్పుడు చాలామంది క్రెడిట్ కార్డుతో పేమెంట్ చేసి దాన్ని ఈఎమ్ఐగా మార్చుకుంటుంటారు. క్రెడిట్ కార్డులు అందించే ప్రయోజనాల్లో ఈఎంఐ ఆప్షన్ చాలా ఉపయోగకరమైందని చెప్పొచ్చు. అయితే క్రెడిట్ కార్డు ఈఎంఐకు సంబంధించి కొన్ని రూల్స్ ఉంటాయి. ఆ రూల్స్ తెలుసుకోకుండా ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా కొన్నిసార్లు నష్టపోయే అవకాశం ఉంది. అందుకే క్రెడిట్ కార్డు ఈఎమ్ఐ తీసుకునేముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీల గురించి తెలుసుకోవాలి. వీటిని చెక్ చేశాకే. సాధారణంగా క్రెడిట్ కార్డు జారీ చేసే సంస్థలు, కార్డు రకాన్ని బట్టి వడ్డీరేట్లను మారుస్తుంటాయి. అలాగే కొన్నింటికి ప్రాసెసింగ్ ఫీజు ఉంటుంది. ఇది ఒకసారి మాత్రమే చెల్లించాలి. అలాగే ఈఎమ్ఐ కాలపరిమితికి ముందే క్రెడిట్ చెల్లించాలనుకుంటే ముందస్తు చెల్లింపు ఛార్జీలు వర్తిస్తాయి. వీటన్నింటినీ చెక్ చేసుకుని ఏ కార్డులో తక్కువ ఛార్జీలు ఉన్నాయో వాటిని ఎంచుకోవడం బెటర్. అలాగే క్రెడిట్ కార్డు విషయంలో ఎక్కువ టైం పీరియడ్ ఎంచుకుంటే తక్కువ వడ్డీ రేటు పడుతుంది. కానీ దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి ఒకసారి చెక్ చేసుకోవాలి. అలాగే కొన్ని క్రెడిట్ కార్డు సంస్థలు 'నో కాస్ట్ ఈఎమ్ఐ' ఆప్షన్ ను అందిస్తాయి. అంటే వీటిపై ఎలాంటి వడ్డీ ఉండదు. తీసుకున్న మొత్తాన్ని ఈఎమ్ఐల రూపంలో తిరిగి చెల్లిస్తే చాలు. టెన్యూవర్ ఇలా..ఇకపోతే ఏఎమ్ఐ టెన్యూవర్‌ను వెసులుబాటుకు అనుగుణంగా ఎంచుకోవాలి. ఎక్కువ ఈఎమ్ఐ చెల్లించలేము అనుకుంటే ఎక్కువ నెలలను ఎంచుకోవాలి. కొన్ని క్రెడిట్ కార్డు సంస్థలు షాపింగ్ పై క్యాష్‌బ్యాక్/రివార్డ్‌లను అందిస్తుంటాయి. అలాంటి కార్డులను ఎంచుకుంటే మరోసారి షాపింగ్ చేసినప్పుడు డిస్కౌంట్స్, రివార్డ్స్ లాంటి ప్రయోజనాలను పొందొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లును ఈఎమ్ఐ కిందకు మార్చుకుంటే.. ఎంత మొత్తం వాడుకున్నారో అంత క్రెడిట్ లిమిట్ తగ్గుతుంది. ఈఎమ్ఐల రూపంలో చెల్లిస్తూ ఉంటే మళ్లీ పెరుగుతుంటుంది. కాబట్టి ఈఎమ్ఐలు పూర్తయ్యే వరకు తక్కువ క్రెడిట్ లిమిట్‌తో సర్దుకోవాల్సి ఉంటుంది.

# ఖజానాలపై నమ్మకం తగ్గిందా ఆర్బీఐ ఆపరేషన్ గోల్డ్ 6 నెలల్లో 64 టన్నుల బంగారం




ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ గందరగోళం, ఆర్థిక అనిశ్చితి మధ్య భారత రిజర్వ్ బ్యాంక్ దేశ ఆస్తులను కాపాడటానికి ఒక ముఖ్యమైన చర్య తీసుకుంది. ఈ సంవత్సరం మార్చి-సెప్టెంబర్ మధ్య, కేవలం ఆరు నెలల్లో రిజర్వ్ బ్యాంక్ విదేశాలలో దాచిన 64 టన్నుల బంగారాన్ని తిరిగి తీసుకువచ్చింది. భారతదేశం ఇకపై తన విలువైన ఆస్తులను విదేశాలలో ఉంచుకోవడానికి ఇష్టపడటం లేదు. ప్రపంచ వేదికపై మారుతున్న అధికార సమతుల్యత, పెరుగుతున్న ఆర్థిక యుద్ధ ముప్పు దృష్ట్యా ఈ చర్య తీసుకుంది. ఈ బంగారం తిరిగి తీసుకురావడం వెనుక ఒక నిర్దిష్టమైన, తక్షణ కారణం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో విదేశీ ఖజానాల విశ్వసనీయత గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తిన అనేక సంఘటనలను ప్రపంచం చూసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, తాలిబన్లు ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించడం అత్యంత ప్రముఖ ఉదాహరణలు. రెండు సందర్భాలలోనూ పాశ్చాత్య దేశాల సమూహం రష్యా, ఆఫ్ఘనిస్తాన్ నుండి బిలియన్ల డాలర్ల విదేశీ మారక నిల్వలను స్వాధీనం చేసుకుంది. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులను వారి ఆస్తుల భద్రతను పరిగణనలోకి తీసుకోవలసి వచ్చింది. పదేళ్ల తర్వాత ఒక కంపెనీని వదిలివేస్తే పెన్షన్ వస్తుందా? మీకు ఒక దేశంతో రాజకీయ విభేదాలు ఉంటే అది మీ స్వంత డబ్బును మీకు వ్యతిరేకంగా ఆయుధంగా ఉపయోగించుకోవచ్చు లేదా దానిని స్తంభింపజేయవచ్చు అనే భయం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో ఒక దేశం సురక్షితమైన ఆస్తిగా పరిగణించబడే మీ బంగారాన్ని మీ స్వంత గడ్డపై మీ స్వంత ఖజానాలలో ఉంచుకోవడం తెలివైన పని. ఆర్బీఐ మార్చి 2023 నుండి విదేశాల నుండి భారతదేశానికి మొత్తం 274 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంది. ఇది కూడా చదవండి: : ఆధార్‌ను ఏ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు.. నియమాలు ఏం చెబుతున్నాయి? భారతదేశ ఖజానాలో ఇప్పుడు ఎంత బంగరం ఉంది? సెప్టెంబర్ 025 చివరి నాటికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొత్తం 880.8 టన్నుల బంగారాన్ని కలిగి ఉంది. ఈ చర్య తర్వాత ఇందులో గణనీయమైన భాగం, 575.8 టన్నులు, ఇప్పుడు భారతదేశం స్వంత ఖజానాలలో ఉంచబడింది. అదనంగా ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ , బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 290.3 టన్నుల బంగారం ఉంది. ఈ రెండు సంస్థలు సాంప్రదాయకంగా ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులకు బంగారు నిల్వలుగా పనిచేస్తున్నాయి. అదనంగా 14 టన్నుల బంగారం బంగారు నిక్షేపాలలో ఉంది. ఈ సంవత్సరం మార్చి 31 నాటికి ఉన్న గణాంకాలను పోల్చి చూస్తే వద్ద మొత్తం 879 టన్నుల బంగారం ఉంది. అందులో 512 టన్నులు భారతదేశంలో, 348.6 టన్నులు విదేశాలలో ఉన్నాయి. ఈ గణాంకాలను ప్రత్యక్షంగా పోల్చి చూస్తే ఆరు నెలల్లో 64 టన్నుల బంగారం భారతదేశానికి ఎలా తీసుకురాబడిందో, విదేశీ నిల్వలు ఎలా తగ్గాయో తెలుస్తుంది.

# జోరుగా ఐఫోన్ అమ్మకాలు యాపిల్ కంపెనీ విలువ 4 ట్రిలియన్ డాలర్లు



తాజాగా ఆ కంపెనీ మార్కెట్ విలువ 4 ట్రిలియన్ల డాలర్లు దాటింది. కొత్త ఐఫోన్ మోడల్స్ అమ్మకాల జోరు పెరగడంతో.. యాపిల్ కంపెనీ షేర్లు కూడా దూసుకెళ్తున్నాయి. యాపిల్ కంపెనీ చరిత్రలో 4 ట్రిలియన్ మార్కెట్ వాల్యూను చేరుకోవడం ఇదే తొలిసారి. ఆ మైలురాయి అందుకున్న మూడవ టెకీ కంపెనీగా యాపిల్ సంస్థ నిలిచింది. గతంలో ఈ రికార్డు అందుకున్న కంపెనీల్లో మైక్రోసాఫ్ట్, నిదియా ఉన్నాయి. సెప్టెంబర్ 9వ తేదీన కొత్తగా రిలీజైన ఐఫోన్ల అమ్మకాల వేగం పెరగడంతో యాపిల్ కంపెనీ షేర్లు అప్పటి నుంచి 13 శాతం వృద్ధి సాధించాయి. దీంతో స్టాక్ మార్కెట్ పాజిటివ్‌గా ముందుకెళ్తున్నది. బుధవారం ఉదయం యాపిల్ కంపెనీ షేర్లు 0.4 శాతం పెరిగాయి. గడిచిన జూలైలో మైక్రోసాఫ్ట్ సంస్థ కూడా 4 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువ అందుకున్నది.

# చాలా పెద్ద మాట అన్నావ్ నటకిరీటి అవ్వకపోతే ఏంటి నీ పరిస్థితి



స్టేజిల మీద గొప్పలు చెప్పడం ఈ మధ్య బాగా ఎక్కువ అయ్యిపోయింది. సినిమా మీద కాన్ఫిడెన్స్ ఉండడం మంచిదే కానీ, మైక్ ముందు ఓవర్ కాన్ఫిడెన్స్ గా మాట్లాడడం మాత్రం ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది. ఈ సినిమా హిట్ అవ్వకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇచ్చేస్తాం. సినిమా బాగోకపోతే చెప్పుతో కొట్టండి. కాలర్ ఎగరేసి చెప్తున్నా సినిమా హిట్ అవుతుంది. ఇలాంటి మాటలు వినడానికి బావుంటాయి కానీ, ఒకసారి సినిమా చూసాక అవేమి లేకపోతే మాత్రం దానికన్నా అవమానం ఇంకొకటి ఉండదు. సోషల్ మీడియాలో ట్రోల్స్ కు బలి కావలసిందే.ఇక ఇప్పుడు ఇదంతా ఎందుకు అంటే.. వివాదాలు మనకు కొత్త కాదు.. మైక్ దొరికితే మనం ఏది మాట్లాడటమే మనకే తెలియదు. ఎన్నిసార్లు ట్రోల్స్ అయినా మనకు పట్టింపు లేదు అనుకుంటాడో ఏమో.. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్.. మరోసారి మైక్ ముందు సంచలన వ్యాఖ్యలే చేశాడు. మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మాస్ జాతర. నాగవంశీ నిర్మించిన ఈ సినిమా నావామ్బర్ 1 న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ గతరాత్రి మాస్ జాతర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన రాజేంద్ర ప్రసాద్ కూడా ఈ ఈవెంట్ కు హాజరయ్యాడు. ఇక స్టేజ్ మీద రాజేంద్ర ప్రసాద్ మాట్లాడు తూ.. 'చాలాకాలం తరువాత ఒక అద్భుతమైన మాస్ సినిమా.. అన్ని మసాలాలు ఉన్న మాస్ సినిమా ఈ మధ్యకాలంలో ఎప్పుడు రాలేదు. ఈ సినిమాలో ఏం ఉంది.. ఏం లేదు నేను చెప్పను. అది మీరు థియేటర్ లోనే చూడాలి. ఈ సినిమా చూసి మీరు షాక్ అవ్వకపోతే నేను సినిమా ఇండస్ట్రీ నుండి వెళ్లిపోతా' అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం నట కిరీటి వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.తమ సినిమా మీద కాన్ఫిడెంట్ ఉండడంలో తప్పు లేదు. కానీ, ఇలా అనవసరమైన ప్రమాణాలు చేసి.. సినిమాపై హైప్ తీసుకోస్తారు భానే ఉంటుంది. కానీ, ఒకవేళ కనుక సినిమా అటు ఇటు అయితే.. న రాజేంద్ర ప్రసాద్ పరిస్థితి ఏంటి..? నిజంగానే ఆయన ఇండస్ట్రీ నుంచి వెళ్ళిపోతాడా.. ? ఇవన్నీ ప్రమోషన్స్ జిమిక్కులు.. ఇలా మాట్లాడితే ఎక్కువ హైప్ దొరుకుతుందని అంటారు అంతే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి మాస్ జాతర కనుక మంచి రెస్పాన్స్ అందుకోకపోతే నట కిరీటి పరిస్థితి ఏంటో చూడాలి.

# మెగాస్టార్ చిరంజీవి సినిమాలో స్టార్ హీరోయిన్



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' అనే పేరుతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. చేస్తున్నారు. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది కాకు ండా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర కూడా చిరంజీవి పూర్తి చేయాల్సి ఉంది. ఎప్పుడో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా వీఎఫ్ఎక్స్ పనులతో వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఈ సినిమా కూడా వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇవి కాకుండా మరో రెండు ప్రాజెక్టులు రెడీగా ఉన్నాయి. వాల్తేరు వీరయ్య లాంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన డైరెక్టర్ బాబీతో ఓ సినిమా చేయనున్నారు చిరంజీవి. కొన్ని రోజుల క్రితమే ఈ ప్రాజెక్టు గురించి ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఇది కాకుండా యువ దర్శకుడు దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కూడా చిరంజీవితో ఓ మూవీ చేయనున్నాడు. దీని గురించి కూడా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది.కాగా వాల్తేరు వీరయ్య తర్వాత మరోసారి జత కట్టారు బాబీ– చిరంజీవి. ఈ చిత్రంలో తమిళ హీరో కార్తీ నటించను న్నాడని ప్రచారం జరుగుతోంది. ఇందుకోసం అతను ఏకంగా రూ.23 కోట్ల రెమ్యునరేషన్ కూడా డిమాండ్ చేశాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అలాగే ఈ ప్రాజెక్టులో చిరంజీవి సరసన మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటిస్తుందనే టాక్ వినిపిస్తుంది. ఇప్పుడు ఇదే విషయంపై స్వయంగా మాళవికనే స్పందించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చింది. 'డైరెక్టర్ బాబీ సార్ తీయబోయే 'మెగా 158ః ప్రాజెక్టులో నేను ఉన్నానని చెప్పి చాలామంది మాట్లాడుకుంటున్నారు. నేను కూడా చిరంజీవి సర్‌తో నటించాలని ఓ దశలో అనుకున్నా. కానీ ఇప్పుడు క్లారిటీ ఇద్దామనుకుంటున్నాను. ఈ ప్రాజెక్టులో నేను లేను. వినిపిస్తున్న రూమర్స్ నిజం కాదు' అని మాళవిక మోహనన్ ట్వీట్ చేసింది. తాను నటించట్లేదని మాళవిక క్లారిటీ ఇవ్వడంతో ఈ ప్రాజెక్టులో హీరోయిన్ గా ఎవరు నటిస్తారో చూడాలి.

# హీరోయిన్‌గా మహేష్ బాబు మేనకోడలు



సూపర్‌స్టార్ కృష్ణ మనవరాలు, ప్రిన్స్ మహేష్ బాబు మేనకోడలు, నటి–నిర్మాత మంజుల ఘట్టమనేని, నటుడు సంజయ్ స్వరూప్ దంపతుల కూతురు జాన్వీ స్వరూప్ సినీ అరంగేట్రానికి రంగం సిద్ధమైంది.ఇవాళ (అక్టోబర్ 29) జాన్వీ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆమె సినీ ప్రవేశం గురించి సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది మంజుల. జాన్వీ అందమైన ఫొటోలను షేర్ చేస్తూ .. 'నా చిన్నారి జాన్వీ ఎంత వేగంగా ఎదిగిపోయిందో! ఇప్పుడు ఆమె రంగుల ప్రపంచమైన సినిమా రంగంలోకి అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉంది. జాన్వీకి మంచి మనసుతో పాటు అద్భుతమైన టాలెంట్ ఉంది. ఆమె ప్రతిభను ప్రపంచం త్వరలోనే చూడబోతోంది. నా డార్లింగ్%ొ% వెండితెర నీకోసం ఎదురుచూస్తోంది. ఐ లవ్యూ సో మచ్. హ్యాపీ బర్త్‌డే మై జాను' అంటూ ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది మంజుల. దీంతో పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు, మహేష్ అభిమానులు జాన్వీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సినిమా ఇండస్ట్రీలోకి ఆమెకు స్వాగతం పలుకుతూ కామెంట్స్ పెడుతున్నారు.జా న్వీ మొదటి సినిమాకు సంబంధించిన కథ, డైరెక్టర్, ప్రొడక్షన్ బ్యానర్ ఇప్పటికే ఖరారైనట్లు సమాచారం. త్వరలోనే దీనిపై ఓ అధికారిక ప్రకటన కూడా వెలువడనుంది. అయితే జాన్వీ స్వరూప్ కు యాక్టింగ్ కొత్తేమీ కాదు. ఇప్పటికే ఆమె ఓ సినిమాలో నటించింది. 2018లో తన తల్లి మంజుల దర్శకత్వం వహించిన 'మనసుకు నచ్చింది' సినిమాలో ఒక చిన్న పాత్రలో కనిపించింది జాన్వీ. సందీప్ కిషన్ హీరోగా నటించిన ఈ సినిమాకు జాన్వీ మేనమామ మహేష్ బాబు వాయిస్ ఓవర్ విశేషం. అయితే ఈ సినిమా పెద్దగా ఆడలేదు.

# మతంతో సంబంధం లేకుండా ప్రేమించి పెళ్లి చేసుకున్నా ప్రియమణి

ఒకప్పుడు సినిమాల్లో హీరోయిన్ గా రాణించింది అందాల భామ ప్రియమణి. తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఇక తెలుగులో పెళ్ళైన కొత్తలో సినిమాతో ప్రేక్షకులకు దగ్గరయిందిఒకప్పుడు సినిమాల్లో హీరోయిన్ గా రాణించింది అందాల భామ ప్రియమణి. తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఇక తెలుగులో పెళ్ళైన కొత్తలో సినిమాతో ప్రేక్షకులకు దగ్గరయిందిఒకప్పుడు సినిమాల్లో హీరోయిన్ గా రాణించింది అందాల భామ ప్రియమణి. తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. తెలుగుతో పాటు తమిళ్ లోనూ ఎన్నో సూపర్ హి ట్ సి ని మా ల్లో నటించి ఆకట్టుకుంది.



ఇక తెలుగులో పెళ్ళైన కొత్తలో సినిమాతో ప్రేక్షకులకు దగ్గరయిందిపరుత్తి వీరన్ సినిమాకు జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న ఘనత కూడా ఈ ముద్దుగుమ్మ సొంతం. అటు వెండితెర, ఇటు బుల్లితెరపై దూసుకుపోతోన్న ప్రియమణి సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇక ప్రియమణి ప్రస్తుతం సినిమాలు, టీవీ షోలు, వెబ్ సిరీస్ లతో బిజీ బిజీగా ఉంటోంది.పరుత్తి వీరన్ సినిమాకు జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న ఘనత కూడా ఈ ముద్దుగుమ్మ సొంతం. అటు వెండితెర, ఇటు బుల్లితెరపై దూసుకుపోతోన్న ప్రియమణి సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇక ప్రియమణి ప్రస్తుతం సినిమాలు, టీవీ షోలు, వెబ్ సిరీస్ లతో బిజీ బిజీగా ఉంటోంది.తెలుగు, తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే హిందీలోనూ సినిమాలు చేస్తోంది. రీసెంట్ గా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన జవాన్ సినిమాలో నటించింది. ఇదిలా ఉంటే గతంలో ప్రియమణి తన ఫ్యామిలీ లైఫ్ గురించి మాట్లాడింది. ఆకామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే హిందీలోనూ సినిమాలు చేస్తోంది. రీసెంట్ గా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన జవాన్ సినిమాలో నటించింది. ఇదిలా ఉంటే గతంలో ప్రియమణి తన ఫ్యామిలీ లైఫ్ గురించి మాట్లాడింది. ఆకామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ముస్లింను పెళ్లి చేసుకున్న తర్వాత ప్రియమణిపై పలువురు విమర్శలు గుప్పించారు. దీని పై ఆమె స్పందిస్తూ.. నా పిల్లలు ఉగ్రవాదులు అవుతారంటూ చేసిన వ్యాఖ్యలను చేశారు. మతంతో సంబంధం లేకుండా ప్రేమించ పెళ్లి చేసుకున్నాను. దాని మీద ఇంత ద్వేషం ఎందుకో అర్థం కావడం లేదు.ముస్లింను పెళ్లి చేసుకున్న తర్వాత ప్రియమణిపై పలువురు విమర్శలు గుప్పించారు. దీని పై ఆమె స్పందిస్తూ.. నా పిల్లలు ఉగ్రవాదులు అవుతారంటూ చేసిన వ్యాఖ్యలను చేశారు. మతంతో సంబంధం లేకుండా ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. దాని మీద ఇంత ద్వేషం ఎందుకో అర్థం కావడం లేదు.నేను ఈద్ రోజున ఒక పోస్ట్ చేసాను. వెంటనే మీరు ఇస్లాంలోకి మారారా అని కామెంట్స్ చేస్తున్నారు. నేను మతం మారానని నీకు తెలుసా?.. ఏది ఏమైనా అది నా నిర్ణయం. పెళ్లికి ముందు నా భర్తతో 'నేను హిందువుగా పుట్టాను, పుట్టాక నా విశ్వాసాన్ని పాటిస్తానని చెప్పాను' అని తెలిపింది ప్రియమణి.నేను ఈద్ రోజున ఒక పోస్ట్ చేసాను. వెంటనే మీరు ఇస్లాంలోకి మారారా అని కామెంట్స్ చేస్తున్నారు. నేను మతం మారానని నీకు తెలుసా?.. ఏది ఏమైనా అది నా నిర్ణయం. పెళ్లికి ముందు నా భర్తతో 'నేను హిందువుగా పుట్టాను, పుట్టాక నా విశ్వాసాన్ని పాటిస్తానని చెప్పాను' అని తెలిపింది ప్రియమణి.

# మరోసారి ఆ హీరోయిన్‌కు ఛాన్స్ ఇచ్చిన నాని



న్యాచురల్ స్టార్ నాని క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా సినీరంగంలోకి అడుగుపెట్టి ఇప్పుడు స్టార్ హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ హీరోకు యూత్ లో ఉన్న ఫాలోయింగ్, అమ్మాయిల ఫ్యాన్స్ గురించి తెలిసిందే. తెలుగు ప్రేక్షకులకు ఎక్కువగా ఇష్టమైన హీరో. అసిస్టెంట్ డైరెక్టర్ గా సినీప్రయాణం స్టార్ట్ చేసిన నాని అనుకోకుండా హీరోగా మారాడు. ఆతర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు నాని. ఇక ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో తన క్రేజ్ ను మరింత పెంచుకోనున్నాడు. ప్రస్తుతం నాని రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు.శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్యారడైజ్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో నాని మాస్ అవతార్ లో కనిపించనున్నాడు. అలాగే మరో సినిమా కూడా చేయనున్నాడుఒకటే ఫ్యామిలీ.. ఏడుగురు హీరోయిన్స్.. అందరూ తోపులే.. ఈ అందాల భామలు ఈవారంటేఇదిలా ఉంటే త్వరలో నాని మరో స్టార్ డైరెక్టర్ తో సినిమా చేయనున్నాడని తెలుస్తుంది. ఆ డైరెక్టర్ ఎవరో కాదు.. శేఖర్ కమ్ముల. ఇటీవలే శేఖర్ ధనుష్ హీరోగా కుబేర అనే సినిమా చేశాడు. ధనుష్, నాగార్జున కాంబినేషన్ లో తెరకెక్కిన కుబేర సినిమా మంచి విజయం సాధించాడు. ఇక ఇప్పుడు నానితో ఆయన ఓ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమా కథను రెడీ చేసే పనిలో ఉన్నాడట శేఖర్ కమ్ముల.నాలుగోసారి బాలయ్య సినిమాలో ఆ బ్యూటీమామూలోడు కాదు మనోడు మహా రసికుడుసినిమా చూసి పిచ్చోళ్ళు అయిపోయిన జనం.. థియేటర్స్‌లో వాంతులు.. పిల్లలు చూడకూడని ఈ మూవీ ఎక్కడఇక ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవి నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఇటీవలే సాయి పల్లవి నాగ చైతన్యతో కలిసి తండేల్ అనే సినిమా చేసింది. ఈ సినిమా మత్యకారుల జీవిత కథతో తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ప్రస్తుతం బాలీవుడ్ లో సినిమా చేస్తుంది సాయి పల్లవి. ఈ సినిమా తర్వాత శేఖర్ కమ్ముల, నాని కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో సాయి పల్లవి నటిస్తుందని టాక్. నాని, సాయి పల్లవి కలిసి ఎమ్.సీ.ఏ, శ్యామ్ సింగరాయ్ సిని మాలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ సూపర్ హిట్ రిపీట్ కానుందని తెలుస్తోంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

# ఇదిదా ట్విస్ట్ అంటే శ్రీజ వర్సెస్ భరణి విన్నర్ ఎవరో చెప్పిన మాధురి ఆసుపత్రికి భరణి



బిగ్ బాస్ సీజన్ 9 ఇప్పుడు అసరైన రణరంగంగా మారింది. రమ్య మోక్ష ఎలిమినేషన్ తర్వాత కంటెస్టెంట్లకు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు బిగ్ బాస్. హౌస్ నుంచి ఎలిమినేట్ అయిన మాజీ కంటెస్టెంట్స్ తో నామినేషన్స్ ప్రక్రియ నిర్వహించాడు. అలాగే ఈసారి మాజీ కంటెస్టెంట్స్ నుంచి శ్రీజ, భరణి ఇద్దరిలో ఒకరికి హౌస్ లోకి రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఇచ్చారు. ఇద్దరిలో ఎవరు హౌస్ లో ఉండబోతున్నారు.. ఎవరు తిరిగి ఇంటికి వెళ్లబోతున్నారు అనేది డిసైడ్ చేసేందుకు ప్రస్తుతం హౌస్ లో టాస్కులు జరుగుతున్నాయి. తాజాగా విడుదలైన ప్రోమోలో శ్రీజ, భరణి రెండు టీమ్స్ మధ్య గట్టిగానే పోటీ జరిగింది. ఈ టాస్కులో ఫిజికల్ గా గట్టిపోటి జరగ డంతో భరణి గాయపడ్డాడు. దీంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. ఈరోజు విడుదలైన మొదటి ప్రోమోలో శ్రీజ, భరణి టీమ్స్. . ఇద్దరిలో ఎవరు గెలిచారు అనే విషయంలో సంచాలకులు కళ్యాణ్, సుమన్ ఇద్దరూ ఏకాభిప్రాయానికి రాలేకపోయారు.ఇక తాజాగా విడుదలైన ప్రోమోలోనూ సుమన్, కళ్యాణ్ ఇద్దరు తమ నిర్ణయాన్ని చెప్పలేకపోయారు. దీంతో భరణి, శ్రీజ ఇద్దరూ కలిసి మరో హౌస్మేట్ ను ఎంపిక చేసుకోవాలని చెప్పడంతో శ్రీజ మాధురిని సెలక్ట్ చేస్తూ అసలైన ట్విస్ట్ ఇచ్చింది. వెంటనే మాధురి నిర్ణయం ఏంటో చెప్పండి అని బిగ్ బాస్ అడగడంతో.. మీరు కరెక్ట్ గా బాక్స్ లోపల అని చెప్పలేదు.. టవర్ ను పడగొట్టాలని చెప్పారు. బాక్స్ లో లేకపోయినా టవర్ అయితే శ్రీజది ఉంది కాబట్టి.. గెలిచింది శ్రీజ బిగ్ బాస్ అని మాధురి అనౌన్స్ చేసింది.ఇక తర్వాత అదే ప్రోమోలో మరో టాస్కు చూపించారు. ఇందులో ఇమ్మూ స్థానంలో రాము ఆడాడు. మళ్లీ నిఖిల్ గౌరవ్ ను ఆపగా.. డీమాన్ ను కంట్రోల్ చేయడానికి భరణి ట్రై చేశాడు. ఈ క్రమంలోనే డీమాన్ ను పట్టుకుని పూల్ లోకి తోసేశాడు భరణి. అప్పుడే భరణికి గాయమైంది. దివ్య చెక్ చేసి డాక్టర్ ను పిలుద్దామని చెప్పడంతో వెంటనే మెడికల్ రూంకు పంపించారు. అక్కడ డాక్టర్ చెక్ చేసి మిమ్మల్ని ఇప్పుడు తీసుకెళ్లాలని చెప్పారు. దీంతో హౌస్ నుంచి ఆసుపత్రికి వెళ్లాడు భరణి.

**Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794**